నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
ప్రకాశం · మార్కాపురం · బాపట్ల
శుక్రవారం 30 జనవరి 2026 | పేజీలు 8



## ఇంటి మీదకు వస్తావా.. రా తెలుస్తుంది

### బుర్రాపై ఎమ్మెల్యే ఇంటూరి ఫైర్

### కందుకూరు అభివృద్ధి, అవినీతిపై చర్చకు సిద్ధమా ?

### ఎమ్మెల్యేగా, రియల్ వ్యాపారిగా నీ ఘనకార్యాలన్నీ మాకు తెలుసు

### కబ్జాదారులను పక్కన పెట్టుకొని నాపై విమర్శలా?

### నీ ఇన్‌ఛార్జి పదవి ఎప్పుడు ఊడుతుందో ముందు చూసుకో?

కందుకూరు, మేజర్‌న్యూస్: కందుకూరు నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధి, అవినీతిపై దమ్ముంటే తనతో ముఖాముఖి చర్చకు రావాలని కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు.. వైసిపి ఇన్చార్జి బుర్రా మధుసూదన్‌కు సవాల్ విసిరారు. నెలకో రెండు నెలలకో ఒకసారి వచ్చి, ఆధారాలు లేకుండా ఆరోపణలు చేసి వెళుతుంటే, ఇక ఎంత మాత్రం సహించేది లేదని ఫైర్ అయ్యారు. మరోసారి అనవసరంగా మాట్లాడితే ఆయన అవినీతి పురాణాన్ని బయటకు తీస్తానని బుర్రాను తీవ్రంగా హెచ్చరించారు. కందుకూరులోని టిడిపి కార్యాలయంలో గురువారం ఆయన మీడియా సమావేశం నిర్వహించారు.

లింగసముద్రం జడ్పీటిసి పెద్ద కబ్జాదారు

ఎమ్మెల్యే నాగేశ్వరరావు మాట్లాడుతూ లింగసముద్రం మండలం పెదపవనిలో

మిగతా 6లో

# పాత జేసీ నిర్లక్ష్యం
# కొత్త జేసీపై ఆశలు

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాదిన్నర దాటినాడప్రకాశం జిల్లాల్లో రెవెన్యూ సమస్యలు యధాతాదంగానే ఉన్నాయి. ప్రధానంగా భూ సమస్యలపై జిల్లా అధికారుల నిర్లక్ష్యం పట్ల ప్రజల్లో అసంతృప్తి రగులుతోంది. ఒకవైపు జిల్లా కలెక్టర్ రాజాబాబు పారదర్శకంగా పాలన అందిస్తూ.. క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ.. ప్రజల మన్ననలు పొందుతుంటే.. రెవెన్యూ సమస్యలను పరిష్కరించాల్సిన కింది స్థాయి అధికారులు మాత్రం పాత వాసన నుంచి బయటపడడం లేదు. నిన్నటి వరకు పని చేసి బదిలీ అయిన జెసి కూడా రైతుల భూ సమస్యలను పరిష్కరించడంలో విఫలమయ్యారనే విమర్శలను మూటగట్టుకొని వెళ్లారు. నేడు జాయింట్ కలెక్టర్‌గా కొత్తగా బాధ్యతలు చేపట్టనున్న కల్పనాకుమారిపై ప్రజలు ఎన్నో ఆశలు పెట్టుకొని ఉన్నారు. జిల్లాలో గత కొంతకాలంగా పరిష్కారం కాకుండా ఉన్న భూ సమస్యలపై ఆమె దృష్టి సారించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

- మండల స్థాయిలో అధికారుల అలసత్వం
- ఏడాదిన్నర గడిచినా పరిష్కారం లేని భూసమస్యలు
- తహసీల్దార్లు, వీఆర్వోలు, ఆర్ఐల నిర్లక్ష్యం
- కార్యాలయాల చుట్టూ రైతుల పడిగాపులు
- నేడు కొత్త జేసీ బాధ్యతలు స్వీకారణ
- సమస్యలపై దృష్టి సారించాలని రైతుల వేడుకోలు

సూర్యప్రతినిధి, ఒంగోలు

గత జగన్ ప్రభుత్వ హయాంలో రైతులు, భూ యజమానులు ఎదుర్కొన్న అన్యాయాలను సరిదిద్దాలనే ఉద్దేశంతో సీఎం చంద్రబాబు రెవెన్యూ శాఖను గాడిన పెట్టాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. భూ కబ్జాలు, అక్రమ రిజిస్ట్రేషన్లు, రెవెన్యూ రికార్డుల తారుమారుపై కఠిన చర్యలు తీసుకోవాలని చెప్పినా జిల్లాస్థాయి అధికారులు మాత్రం ఆ ఆదేశాలను గాలికి వదిలేస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రభుత్వ, ప్రైవేటు భూముల కబ్జాలపై టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చేయాలని సీఎం స్పష్టంగా చెప్పినా ఏడాదిన్నర గడిచినా ఆచరణకు నోచుకోలేదు. కూటమి ప్రభుత్వం



అధికారంలోకి వచ్చి ఏడాదిన్నర దాటినా ప్రకాశం జిల్లాల్లో రెవెన్యూ సమస్యలు యధాతాదంగానే ఉన్నాయి. ప్రధానంగా భూ సమస్యలపై

మిగతా 6లో

# కొప్పోలు బయోమైనింగ్ కేంద్రం పరిశీలన

## పనులు వేగం పెంచాలని అధికారులకు ఆదేశాలు



ఒంగోలు కార్పొరేషన్, మేజర్‌న్యూస్: ఒంగోలు నగరంలోని కొప్పోలు బయోమైనింగ్ కేంద్రాన్ని స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్ గురువారం ఉదయం ఆకస్మికంగా తనిఖీ చేశారు. అక్కడ జరుగుతున్న పనులను పరిశీలించారు. సిబ్బందిని అడిగి వివరాలు తెలుసుకున్నారు. లెగసీ వేస్ట్ పనులు జరుగుతున్న తీరును పరిశీలించారు. స్థానిక అధికారులు, కాంట్రాక్టర్ల నుంచి వివరాలు తెలుసుకున్నారు. పనుల వేగం పెంచాలని అధికారులను ఆదేశించారు. ఆర్డీఎఫ్ డిస్పోజల్‌పై దృష్టిసారించాలని, త్వరితగతిన పూర్తి చేయాలని చెప్పారు. ఈ సందర్భంగా పట్టాభిరామ్ మాట్లాడుతూ ఒంగోలు నగరంలో ప్రతిరోజూ ఉత్పత్తి అయ్యే ఫ్రెష్ వేస్ట్ ప్రాసెసింగ్ ప్లాంట్ ఏర్పాటుకు టెండర్ల ప్రక్రియ జరుగుతోందని తెలిపారు. రోజుకు 160 టన్నుల వ్యర్థాలను ప్రాసెస్ చేసే ఐఎస్‌డబ్ల్యూఎం (ఇంటిగ్రేటెడ్ సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్) కేంద్రం ఏర్పాటుకు తగిన స్థలం త్వరితగతిన సేకరించమని అధికారులను ఆదేశించారు. ఐఎస్‌డబ్ల్యూఎం ద్వారా ఏ రోజు చెత్త ఆ రోజు ప్రాసెస్సింగ్ జరుగుతుందుని వివరించారు. కొప్పోలు కేంద్రంలో 61,929 మెట్రిక్ టన్నుల వేస్ట్ కోసం టెండర్లు పిలిచామని, అందులో 41 శాతం డిస్పోజల్ జరిగిందని చెప్పారు. అదనంగా 75,000 మెట్రిక్ టన్నుల వేస్ట్ తొలగింపు కోసం టెండర్ ప్రక్రియ జరుగుతోందని తెలిపారు. హెల్త్‌ఆఫీసర్ వైష్ణవి, అసిస్టెంట్ ఇంజినీర్ చాణక్య, బయోమైనింగ్ కేంద్రం గురించి కొన్ని వివరాలను స్వచ్ఛఆంధ్ర కార్పొరేషన్ చైర్మన్‌కు వివరించారు.





# అమ్మ భాషకు వందనం

- ఒంగోలు వేదికగా బాలల ప్రపంచ తెలుగు మహాసభలు
- డిసెంబర్ 5, 6 తేదీల్లో ఒంగోలు నెక్స్‌జెన్ పాఠశాలలో నిర్వహణ
- లోగో ఆవిష్కరించిన వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్

సూర్యప్రతినిధి, ఒంగోలు

తెలుగు భాషను కేవలం భావోద్వేగానికి పరిమితం చేయకుండా, పాలన–సమాజ నిర్మాణంలో కీలక అస్త్రంగా మలచాలన్న దిశగా బాలల ప్రపంచ తెలుగు మహాసభలు ముందడుగు వేస్తున్నాయి. డిసెంబర్ 5, 6 తేదీల్లో ఒంగోలులో జరగనున్న ఈ మహాసభలకు సంబంధించిన లోగోను ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి సత్యకుమార్ యాదవ్ మాట్లాడుతూ “తల్లి భాషకు ప్రాధాన్యం ఇచ్చినప్పుడే రాష్ట్రానికి ఆత్మ గౌరవం ఉంటుంది. పిల్లల్లో

మిగతా 8లో



బారామతిలో మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రి అజిత్‌పవార్ అంత్యక్రియల్లో పాల్గొని పార్థివదేహానికి నివాళు లర్పించి, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేసిన ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి, రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్‌లు

# కల్తీ నెయ్యి పాపం వైసిపిదే

### పామాయిల్ ఇతర కెమికల్స్ వాడినట్లు తేల్చిన సిట్

### తప్పును కప్పిపుచ్చుకోవాలని జగన్ బ్యాచ్ బుకాయింపు

### మీడియాతో ఇన్‌చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి

దర్శి, మేజర్‌న్యూస్: దేవదేవుడు వెంకన్న ఆస్తులు కొట్టేయాలన్న కుట్రతో పవిత్రమైన లడ్డు ప్రసాదాన్ని జగన్ కల్తీ చేయించారని, తిరుపతి లడ్డు కల్తీ జరిగిందని సుప్రీంకోర్టు ఏర్పాటు చేసిన సిట్ స్పష్టం చేసిందని, పామాయిల్ ఇతర కెమికల్స్‌తో లడ్డు కల్తీ జరిగిందని నెయ్యి అనేది లేదని సిట్ స్పష్టం చేసిందని దర్శి నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి అన్నారు. దర్శిలో



గురువారం డాక్టర్ లక్ష్మి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. చంద్రబాబు అభివృద్ధి సంక్షేమానికి బ్రాండ్ అంబాసిడర్ అయితే టీం 11 కల్తీ నెయ్యి కోడి కత్తి కల్తీ మద్యానికి బ్రాండ్ అంబాసిడర్లని ఆమె అన్నారు. జగన్‌రెడ్డి అమాయకుడిగా చాలాసార్లు చెప్పుకుని ప్రజలను మోసగించారు. ఐదేళ్లు ప్రజలతో కాకుండా ప్రసిద్ధ తిరుమల వెంకటేశ్వర స్వామి కూడా మోసం చేయాలని

మిగతా 6లో

## గ్రూప్ 2 పరీక్షలలో సత్తాచాటిన గుమ్మడి వినోద్‌బాబు




కారంచేడు, మేజర్‌న్యూస్: కారంచేడు మండలం రంగప్పనాయుడువారిపాలెం గ్రామానికి చెందిన గుమ్మడి ఏసోబు కుమారుడు గుమ్మడి వినోద్ బాబు 2026 గ్రూప్ 2 పరీక్షలలో ఏఎస్ఓగా ఎంపికై సత్తా చాటాడు. వినోద్ బాబు ఇంటర్మీడియట్ వరకు చదివి డిగ్రీ ఉత్తీర్ణత కాకపోవడంతో గ్రామంలో వ్యవసాయం చేసుకుంటూ గ్రామ సచివాలయం నందు వాలంటీర్ గా రెండు సంవత్సరాలు పనిచేశాడు. అనంతరం ఒంగోలు అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ నందు ఎస్ ఏ డబ్ల్యు సానిటరీ అటెండర్ గా పనిచేస్తూ ఓపెన్ డిగ్రీ చదివి గ్రూప్-2 పరీక్షలకు శిక్షణ పొంది 2026 గ్రూప్ 2 పరీక్షలలో అసిస్టెంట్ సెక్షన్ ఆఫీసర్ గా ఎంపిక అయ్యాడు. ఈ సందర్భంగా గ్రామస్తులు స్నేహితులు బంధువులు వినోద్ బాబుకు శుభాకాంక్షలు తెలిపారు. ఉద్యోగం చేస్తూనే కష్టపడి చదివి గ్రూప్-2 ఉద్యోగం సాధించడం తమకు ఎంతో సంతోషంగా ఉందని గ్రామస్తులు బంధువులు అంటున్నారు.




## బాల్యవివాహాల నియంత్రణకు కృషి చేయాలి

చెరుకుపల్లి, మేజర్‌న్యూస్: బాల్యవివాహాల నియంత్రణే లక్ష్యంగా బాల్య వివాహ ముక్తభారత్ కార్యక్రమంలో భాగంగా మండలంలోని గుళ్లపల్లి గ్రామంలోని మక్కా మసీదు నందు అవగాహన కార్యక్రమం నిర్వహించినట్లు అంగన్వాడి వర్కర్ శిరీష తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భారతదేశాన్ని బాల్య వివాహాలు లేని దేశంగా మార్చడం కోసం కేంద్ర ప్రభుత్వం 2024 నవంబర్ లో బాల్య వివాహ ముక్తభారత్ అభియాన్ కార్యక్రమం ప్రారంభించిందని, బాలికల సాధికారత ద్వారా వికసిత భారత్ అభివృద్ధి చెందిన భారతదేశం లక్ష్యాన్ని సాధించడం లక్ష్యంగా పెట్టుకుందని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ వర్కర్లు సక్కుబాయి, షహనాజ్, నాగరాజకుమారి, సుధా లక్ష్మి మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.



## భక్తిశ్రద్ధలతో భీష్మ ఏకాదశి

భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన భట్టిప్రోలు లోని సాధనమండలి బ్రహ్మ విద్యాశ్రమం నందు భీష్మ ఏకాదశి నీ భక్తిశ్రద్ధలతో నిర్వహించినట్లు సాధనమండలి బ్రహ్మ విద్యాశ్రమం అధ్యక్షురాలు బూర్లె అరుణ కుమారి తెలిపారు.ఈ సందర్భంగా అరుణ్ కుమారి మాట్లాడుతూ గురువారం ఉదయం నుండి ఆశ్రమంలోవిష్ణు సహస్రనామ పారాయణ,మరియు గీత కర్పూర యజ్ఞం, భీష్మాచార్యుల చరిత్ర సత్సంగం జరిగినట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో పులికొండ దేవసేన ఆండాలు,కాళంగి హేమలత,బూరెల రాజరాజేశ్వరి,దర్శి శశికళ, బొలిశెట్టి జ్యోతిర్మయి, జల్లూరి వాణి మరియు భక్తులు పాల్గొన్నారు.

## అబ్కారీ శాఖ అధికారిగా గీత కార్మికుని బిడ్డ



వేమూరు(భట్టిప్రోలు) మేజర్‌న్యూస్: కల్లుగీత కార్మికునుగా జీవనాని సాగించే కార్మికుని కుమారుడు నేడు అబ్కారి శాఖ అధికారిగా ఉద్యోగం సాధించాడు. ప్రభుత్వం విడుదల చేసిన గ్రూప్ టు ఫలితాల్లో వేమూరు మండలం బలిజేపల్లి గ్రామానికి చెందిన గీత కార్మికుడు బెల్లంకొండ వెంకటేశ్వరరావు..రాఘవమ్మల కుమారుడు బెల్లంకొండ రామయ్య రాయుడు ఎక్సైజ్ శాఖ సబ్ ఇన్స్పెక్టర్గా గ్రూప్ 2 ఫలితాల్లో ఉద్యోగం సాధించాడు.

## జగన్‌ను కలిసిన మోదుగుల బసవన్నరెడ్డి



బాపట్ల, మేజర్‌న్యూస్: తాడేపల్లి వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్యాలయము నందు పార్టీ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రివర్యులు వైయస్ జగన్మోహన్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలసిన రాష్ట్ర కార్యదర్శి చీరాల,పర్చూరు నియోజకవర్గాల అబ్జర్వర్ మోదుగుల బసవపున్నారెడ్డి

# క్యాంపస్ ఇంటర్వ్యూలో సత్తాచాటిన శ్రీ హర్షిణి విద్యార్థులు



అద్దంకి, మేజర్‌న్యూస్: ఈనెల 28వ తేదీన ఒంగోలులోని అద్దంకి హర్షిని క్యాంపస్ లో జరిగిన ప్రాంగణ నియామకాల్లో అద్దంకి శ్రీహర్షిని డిగ్రీ కళాశాల విద్యార్థులు సత్తా సాటారు. ఫోక్స్ కాన్ కంపెనీ, టాటా ఎలక్ట్రానిక్స్ కంపెనీలలో అద్దంకి శ్రీ హర్షిణి బ్రాంచ్ లో ఫైనల్ డిగ్రీ విద్యార్థులు 26 మంది సెలెక్ట్ అయినారు. వీరందరూ ఈనెల 30వ తారీఖున బయలుదేరి బెంగళూరులో ఫిబ్రవరి ఒకటో తారీకున ఉద్యోగంలో జాయిన్ అవుతారని కళాశాల ప్రిన్సిపాల్ పోపూరి నరసింహారావు తెలిపారు. కేవలము సెలెక్ట్ చేయడమే కాకుండా వారిని ఉద్యోగంలో చేర్పించేది కూడా శ్రీ హర్షిణి బాధ్యతగా తీసుకొని వాళ్లకి కావలసినటువంటి అన్ని రకాల జాగ్రత్తలు సదుపాయాలు కలుగజేస్తున్నదన్నారు. వీరు ఒంగోలు నుండి బెంగళూరు వెళ్ళడానికి ప్రత్యేకమైన బస్సు కూడా ఏర్పాటు చేయడమైనదని, ఆడపిల్లలకు తగిన భద్రత కల్పించే విధంగా కంపెనీ వాళ్లతోటి మాట్లాడి ఏర్పాటు చేయడమైనదన్నారు. ఈ సంవత్సరము ఇది మొదటి ప్రాంగణ నియామకమనీ, వచ్చేవారం డెల్ కంపెనీ వాళ్ళు కూడా క్యాంపస్ డ్రైవ్ కి వస్తున్నట్లు వెల్లడించారు. ఇదేవిధంగా ప్రతి వారము పలు కంపెనీలు వచ్చి తమ కళాశాల విద్యార్థులకు ప్రాంగణ నియమకాలు చేపడుతుంటారని, దానికి కావలసినటువంటి ఏర్పాట్లు అన్నీ కూడా శ్రీ హర్షిణి విద్యాసంస్థల చైర్మన్ గోరంట్ల రవికుమార్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. తద్వారా హర్షిని కాలేజీలలో చదువుకుంటున్న విద్యార్థులందరూ కూడా ప్రాంగణ నియమకాల్లో 100 శాతం సెలెక్ట్ అవుతారన్నారు. శ్రీ హర్షిణిలో చదివిన విద్యార్థులకు డిగ్రీ తో పాటు ప్లేసెమెంట్స్ కూడా ఇచ్చే బాధ్యత శ్రీ హర్షిణి తీసుకుంటుందనేది మరొకసారి రుజువైందన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ పోపూరి నరసింహారావు, వైస్ ప్రిన్సిపాల్ జ్యోతి రమేష్ బాబు, అధ్యాపక బృందము ఉద్యోగాలకు ఎంపికైన విద్యార్థిని విద్యార్థులను అభినందించారు.

## వరికుప్ప దగ్ధమై రూ 60 వేలు నష్టం



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: గుర్తు తెలియని వ్యక్తులు వరి కుప్పకు నిప్పంటించి దగ్ధం చేసిన సంఘటన భట్టిప్రోలు మండలం అద్దెపల్లి గ్రామంలో చోటుచేసుకుంది. బాధితుడు డొక్కు శివయ్య తెలిపిన వివరాల ప్రకారం భట్టిప్రోలు మండలం అద్దెపల్లి గ్రామానికి చెందిన ఎకరం పొలంలో వరి సాగు చేసి కుప్పగా వేసిన వరి కుప్పను గుర్తు తెలియని వ్యక్తులు దగ్ధం చేశారన్నారు. తెల్లవారుజామున గుర్తుతెలియని వ్యక్తులు తన ఎకరం వరికుప్పకు నిప్పంటించగా చూసి వెళ్లే సమయానికి పూర్తిగా దగ్ధమైందని తెలిపారు. సంఘటన స్థలాన్ని భట్టిప్రోలు ఎస్ ఐ ఎం శివయ్య రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి తూ నుగుంట్ల సాయి బాబా,భట్టిప్రోలు మండల వైస్ ఎంపీపీ ఎడ్ల జయ సీలరావు, డొక్కు శ్రీనివా సరావు,ఖమ్మం సుధీర్,డొక్కు వెంకటేశ్వరరావు తదిత రైతులు వరికుప్పల సందర్శించారు. బాధితుడు ఇచ్చిన ఫిర్యాదును పురస్కరించుకుని ఎస్ఐ శివయ్య కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.




## ఎస్సై పులి గోపికి శుభాకాంక్షలు తెలిపిన బుచ్చిబాబు

పర్చూరు, మేజర్‌న్యూస్: ఇటీవల నూతనంగా ఎస్సై బాధ్యతలు స్వీకరించిన పులి గోపిని తిమ్మరాజుపాలెం గ్రామానికి చెందిన ఏపీ మాజీ పొగాకు ఉత్పత్తిదారుల సహకార సంఘం యూనియన్ డైరెక్టర్ కె.బుచ్చిబాబు మర్యాదపూర్వకంగా కలిసి దుశ్శాలువతో సన్మానించి శుభాకాంక్షలు తెలపడం జరిగింది. ఈ సందర్భంగా బుచ్చిబాబు మాట్లాడుతూ ట్రైనింగ్ ఎస్సైగా పర్చూరు వచ్చి ట్రైనింగ్ అనంతరం పర్చూరు పోలీస్ స్టేషన్ కు ఎస్సైగా నియమితులైన పులి గోపిని అభినందిస్తూ సన్మానించారు. భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు . ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మాజీ నాయకులు మల్లాది హనుమంతరావు, గోరంట్ల శంకర్, గోరంట్ల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో అభివృద్ధి చూసి ఓర్వలేకపోతున్న వైసిపి



చెరుకుపల్లి, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం చేస్తు న్న అభివృద్ధిని చూసి ఓర్వలేక వైయ స్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ మంత్రివర్యులు పేర్ని నాని ఇటీవల మా రేపల్లె శాసనసభ్యులు రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రివర్యులు అనగాని సత్యప్రసాద్ పై చేసిన విమర్శలను పిటా వెంకటేశ్వర్లు నేను తెలుగుదేశం పార్టీ సీనియర్ కార్యకర్తగా ఖండిస్తున్నాను. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాల పరిపాలనలో రాష్ట్రాన్ని అధోగతి పాలు చేసి, మీ నాయకుల దోచుకోవటం, దాచుకోవటం, అమాయకులపై దౌర్జన్యాలు, తప్పుడు కేసులు పెట్టినప్పుడు నీకు తప్పు అనిపించలేదా. కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ప్రసాదములలో కల్తీ చేయుట తప్పు కదా, అమరావతిని మూడుముక్కలు చేసి పొలాలు ఇచ్చిన రైతులను రోడ్డు పాలు చేశారు. రాష్ట్రంలో పరిశ్రమలను పక్క రాష్ట్రాలకు పంపిన ఘనత మీది.ఉద్యోగస్తులకు సకాలంలో జీవితములు ఇవ్వకుండా ఇబ్బంది పెట్టి వారు ని అరెస్టు చేయించి జైల్లో పెట్టించిన ఘనత మీది.మాజీ ముఖ్యమంత్రి వర్యులు జగన్ మోహన రెడ్డి పాదయాత్రతో బయటకు వస్తాను అంటున్నారు రమ్మనండి స్వాగతిస్తాం కూటమి నాయకులు చేసిన అభివృద్ధి పనులను చూసి సంతోష పడమనండి రోడ్లు ఏ విధంగా అభివృద్ధి చెంది ఉన్నాయో చూడమనండి అని ఆయన తెలిపారు. అభివృద్ధి ధ్యేయంగా పనిచేసే మంత్రి అనగాని పై నోరు జాడటం తగదు అని ఆయన తెలిపారు. మరోసారి అలా జరుగుతే తగిన గుణపాఠం చెబుతామని ఆయన హెచ్చరించారు.



## ప్రసన్నాంజనేయ స్వామి దేవస్థానానికి రూ. 1,11,116 విరాళం

అద్దంకి, మేజర్‌న్యూస్: అద్దంకి మండలం శ్రీ సింగరకొండ ప్రసన్నాంజనేయ స్వామివారి దేవస్థానంలో భీష్మ ఏకాదశి సందర్భంగా గురువారం స్వామివారికి పూజలు నిర్వహించినారు. విజయవాడ వాస్తవ్యులు చిన్ని కామేశ్వరరావు పూర్ణావతి దంపతులు ఆలయ రాతి ముఖ మండపాలకి , గాలిగోపురాలు నిర్మాణ నిమిత్తం రూ. 1,111 16.00 విరాళము పాలకమండలి అధ్యక్షులు చుండూరు మురళీ సుధాకర్ రావు అందజేసినారు. పా లకమండలి సభ్యులు కోనంకి సుబ్బారావు పాల్గొన్నారు. దాత లకు పూజా కార్యక్రమాలు తదనంతరం స్వామివారి శేష వస్త్ర ము, ఫోటో, తీర్థప్రసాదములు ఇచ్చి అర్చకులు సత్కరించారు.

## వ్యాపారస్తులు ట్రేడ్ లైసెన్సు తీసుకోవాలి




కనిగిరి, మేజర్‌న్యూస్: పట్టణం లోని హోటళ్లు, కిరాణ, వ్యాపార సముదాయాల యజమానులు తప్పని సరిగా మున్సిపాలిటి నుంచి ట్రేడ్ లైసెన్స్ తీసుకోవాలని మునిసిపల్ కమీషనర్ పర్వతనేని శ్రీధర్ అన్నారు. గురువారం కనిగిరి పురపాలకసంఘము కార్యాల యంలో ఇంటి పన్నులు, బిల్డింగ్ ప్లాన్, ట్రేడ్ లైసెన్సుల జారీ, పునరుద్ధరణలపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమీషనర్ పి. శ్రీధర్ మాట్లాడుతూ ట్రేడ్ లైసెన్సుల ఫీజుల రూపంలో పురపాలకసంఘము ఆదాయం రావాల్సి ఉందని, వాటిపై శానిటరీ సెక్రెటరీలు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. శానిటేషన్ సెక్రటరీలను ఆయా సచివాలయ పరిధిలో పర్యటించేలా చూడాలని, ప్రతి దుకాణదారుడు, వ్యాపారస్తుడు ట్రేడ్ లైసెన్సను తీసుకునేలా, పునరుద్ధరణ చేసుకునేలా ప్రణాళికలు రూపొందించుకోవాలని సూచించారు. వ్యాపారు స్తులందరూ తప్పని సరిగా ట్రేడ్ లైసెన్స్ తీసుకోవాలని లేనట్లయితే చర్యలు తప్పవని హెచ్చరించారు. పట్టణ ప్రణాళికా సిబ్బంది అనధికార కట్టడాలను గుర్తించి సంబధిత యజమానులకు నోటీసులు ఇచ్చి బిపిఎస్, ఎల్.ఆర్.ఎస్ స్కీం ద్వారా చలనాలు కట్టించేలా చూడాలన్నారు. ఈ సమావేశంలో మేనేజర్ ప్రసాద్, అసిస్టెంట్ ఇంజనీర్ కోటేశ్వరరావు, శానిటరి ఇన్స్పెక్టర్ నాయబ్ రసూల్, మునిసిపల్ సిబ్బంది పూర్ణిమ, చెన్నకేశవ, సాయి, సుబ్రహ్మణ్యం, పవన్, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రేపు మున్సిపల్ కౌన్సిల్ సమావేశం



రేపల్లె, మేజర్‌న్యూస్: రేపల్లె మున్సిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశం ఈనెల 31 వ తారీకు శనివారం ఉదయం 11 గంటలకు కౌన్సిల్ హాలులో జరుగుతుందని మునిసిపల్ కమిషనర్ కాకర్ల సాంబశివరావు తెలిపారు. చైర్పర్సన్ కట్ట మంగ సమావేశానికి అధ్యక్షత వహిస్తారు. కావున కౌన్సిల్ సభ్యులు, కో - ఆప్షన్ సభ్యులు, మున్సిపల్ వివిధ విభాగాల అధికారులు సమావేశానికి హాజరు కావలసిందిగా కమిషనర్ కోరారు.



## సమ్మె నోటీసు ఇచ్చిన కార్మికులు

గిద్దలూరు, మేజర్‌న్యూస్: ఫిబ్రవరి 12వ తేదీన జరుగు జాతీయ సమ్మెలో గిద్దలూరు మండలంలోని మధ్యాహ్న భోజన పథకం కార్మికులు, స్కూల్ శానిటైజర్ వర్కర్స్ సమస్యల పరిష్కారం కోసం సమ్మె చేస్తున్నామని గిద్దలూరు ఎంఈఓ కార్యాలయంలో సమ్మె నోటీసు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా మధ్యాహ్నం భోజనం పథకం కార్మిక సంఘం నాయకులు ఏ.కుమారి, స్కూల్ శానిటేషన్ వర్కర్స్ యూనియన్ నాయకులు ఎం.మేరీ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్మికులకు నష్టంగా తీసుకొస్తున్నాను లేబర్ కోడలు రద్దు చేయాలని, ప్రతి కార్మికురాలికి కనీస వేతనం ఇవ్వాలని, చేస్తున్న పనికి భద్రత కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మధ్యాహ్న భోజన పథకం కార్మిక సంఘం నాయకులు ఎన్.లక్ష్మీదేవి, కె.నర్సమ్మ, స్కూల్ శానిటైజర్ వర్కర్స్ యూనియన్‌నాయకులు అనిత,దేవి, మరియమ్మ పాల్గొన్నారు.

## లక్ష తులసి దళాలతో స్వామివారికి పూజ



ఉలవపాడు, మేజర్‌న్యూస్: భీష్మ ఏకాదశి పండుగ సందర్భంగా ఉలవపాడులో వేంచేసియున్న శ్రీ వేణుగోపాల స్వామి ఆలయం నందు స్వామివారికి లక్ష తులసి దళాలతో గురువారం పూజ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త కోటిరెడ్డి సుధీష్ చంద్రా రెడ్డి, ఆలయ కార్య నిర్వహణాధికారి వి.రంగరాజు, భక్తులు పాల్గొన్నారు.

## వివాహ మహోత్సవంలో ముత్తుముల దివేష్

గిద్దలూరు, మేజర్‌న్యూస్: మార్కాపురం జిల్లా గిద్దలూరు మండలం సంజీరాయునిపేట గ్రామంలో శ్రీ పెద్ద ఓబయ్య ( రిటైర్డ్ ఆర్మీ) శ్రీమతి విజయ కుమారి కుమారుని వివాహంలో ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి కుమారుడు అయిన ముత్తుముల దివేష్ రెడ్డి పాల్గొని వధూవరులు అయిన మహేష్ బాబు, ప్రియ వందనలను ఆశీర్వదించారు. కార్యక్రమంలో గిద్దలూరు మండల పార్టీ అధ్యక్షుడు మార్తాల సుబ్బారెడ్డి, మార్కెట్ యార్డ్ చైర్మన్ బైలడుగు బాలయ్య, సొసైటీ బ్యాంక్ చైర్మన్ ముచకుంట్ల రామ సుబ్బయ్య, గంగనం పల్లి వెంకట సుబ్బయ్య, షేక్షా వలి, చంద్రాయుడు, మాజీ ఎంపీటీసీ రాజయ్య, కోటిరెడ్డి తదితరులు పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు.



# అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం



చీమకుర్తి, మేజర్‌న్యూస్: కలెక్టర్ & జిల్లా ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు చీమకుర్తి తహాశీల్దార్ కార్యాలయంలో గురువారం 107-సంతనూతలపాడు (ఎస్.సి), అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలోని చీమకుర్తి, యస్.యన్.పాడు, మద్దిపాడు, నాగులుప్పల పాడు మండలాల తహాశీల్దార్లు, మునిసిపల్ కమీషనర్, అన్ని పార్టీల రాజకీయ ప్రతి నిధులతో అసిస్టెంట్ ఎలక్ట్రోరల్ రిజిస్ట్రేషన్ అధికారి &చీమకుర్తి తహసీల్దారు ఆర్. బ్రహ్మయ్య సమావేశంను నిర్వహించారు. ఈ సమావేశంలో సంతనూతలపాడు అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో 2002ఓటర్ లిస్టులోని పేర్లు మరియు ప్రస్తుతం ఉన్న 2025 ఓటర్ లిస్టు పేర్లులను ప్రతి బూత్ లెవెల్ అధికారి మ్యాపింగ్, యాడ్ ప్రోజినీ చేయమని సీఈఓ ఆఫీసు నుండి ఆదేశాలు జారీ చేశారు. ప్రస్తుతం కలర్ ఓటరు జాబితాలోని పేర్లు(నేమ్), రిలేటివ్ పేరు(నేమ్ అఫ్ రెలెటివ్), మొబైల్ నెంబరు (ఓటర్ మొబైల్), రిలేషన్ టైపు (టైపు అఫ్ రిలేషన్), హౌస్ నెంబరు( హౌస్ నెంబర్), డేట్ అఫ్ బర్త్ (డేట్ అఫ్ బర్త్), తప్పులు, బ్లాకు & వైట్ (బ్లాక్ & వైట్ ), స్మాల్ ఫొటోస్(వెరీ స్మాల్), పూర్ క్వాలిటీ ఇమ్మేజేస్ (పూర్ క్వాలిటీ ఇమేజెస్), నాన్ హ్యూమన్ ఫొటోస్ (నాన్ హ్యూమన్ ఫొటోస్) ఫోటోలు సరిగా లేని వాటిని గుర్తించి వాటికీ ప్రతి బి. ఎల్. ఓ.,ఫారం 8 కరెక్షన్ కు అప్లై చేయమని కలెక్టర్ & జిల్లా ఎన్నికల అధికారి, ప్రకాశం జిల్లా వారు ఆదేశించారు. వారి ఆదేశాల ప్రకారం బి. ఎల్. ఓ.,లు కలర్ ఓటరు లిస్టు నందు ఐడెంటిఫై చేసిన ఎర్రర్ లు మొత్తం 37,633 ను గుర్తించి యున్నారు. వాటిలో బూత్ లెవెల్ అధికారులు 1864 ఫారం లను రైజ్ చేసి యున్నారు. మిగిలిన వాటిని కూడా ఫారం 8 కరెక్షన్ లకు క్లెయిమ్ లను రైస్ చేయమని బూత్ లెవెల్ అధికారుల ను ఆదేశాలు జారీ చేశారు. ఈ సమావేశంలో చీమకుర్తి తహాశీల్దార్ ఆర్.బ్రహ్మయ్య, సంతనూతలపాడు తహాశీల్దార్ యస్.యల్.నారాయణరెడ్డి, మద్దిపాడు మండలము నుండి రెవిన్యు ఇన్స్పెక్టర్, నాగులుప్పలపాడు డిప్యూటీ తహసీల్దారు,ఎలక్షన్ ఉప తహసీల్దారు, మరియు వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు టీడీపీ పార్టీ ప్రతినిధి మన్నం ప్రసాద్, గొల్లపూడి సుబ్బారావు, వైస్సార్సీపి పార్టీ ప్రతి నిధి పి. వెంకటేశ్వర్లు, బీజేపీ ప్రతినిధి బి. శంకర రావు, జనసేన పార్టీ ప్రతినిధి యం. సురేష్, కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి టి.సుబ్బారావు పాల్గొన్నారు.

# జాతీయ సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి

హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: ఫిబ్రవరి 12న జాతీయ సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని జిల్లా సీఐటీయూ కార్యదర్శి రాయల మాలకొండయ్య పిలుపునిచ్చారు. గురువారం హనుమంతునిపాడు తాసిల్దార్ ఎస్కే నాగుల్ మీరాకు వీఆర్ఏల డిమాండ్స్‌తో కూడిన వినతి పత్రం ఇవ్వడం జరిగింది. లేబర్ కోడ్స్ రద్దు చేయాలని కోరుతూ కేంద్ర కార్మిక సంఘాలు పిలుపు మేరకు దేశవ్యాప్త సమ్మెకు పిలుపునిచ్చిన సందర్భంగా వారు మాట్లాడుతూ మన రాష్ట్రంలో కేవలం 11000 మాత్రమే జీతాలు చెల్లిస్తున్నారని, ఈ జీతంతో కుటుంబాలు గడవక వీఆర్ఏలు అప్పులు పాలవుతున్నారని, కూటమీ ప్రభుత్వం వచ్చి రాగానే నిబంధనలకు విరుద్ధంగా నైట్ డ్యూటీలు వేశారని, కానీ టిఏ, డిఎల్ కింద ఒక్క పైసా కూడా ఇవ్వలేదని, దశాబ్దాల తరబడి పనిచేస్తున్న నామినీలను వీఆర్ఏలుగా గుర్తించడం లేదని, వీఆర్వో ,అటెండర్, వాచ్మెన్, రికార్డ్ అసిస్టెంట్, డ్రైవర్ కాలి పోస్టులలో 70శాతం వీఆర్ఏలకు కేటాయించాలని, అర్హులైన వారితో కాలీలను భర్తీ చేయాలని,





డిఏను జీతంతో కలపాలని తదితర డిమాండ్ల పరిష్కారం కోసం ఫిబ్రవరి 12న జరిగే దేశవ్యాప్త సమ్మెలో ఈఆర్ఏలు, అంగనవాడి, ఆశా వర్కర్స్, మధ్యాహ్న భోజన కార్మికులు, పాఠశాల ఆయాలు, బిల్డింగ్ వర్కర్స్, ఆటో వర్కర్స్, పంచాయతీకార్మికులు, ఫీల్డ్‌అసిస్టెంట్లు, ఉద్యోగ కార్మికులుఅందరు మండల కేంద్రంలో పాల్గొని సమ్మెను జయప్రదం చేయాలని వారన్నారు. ఈ కార్యక్రమంలో వీఆర్ఏ నాయకులు జ్యోతి, రోశయ్య పాల్గొన్నారు.

# విద్యార్థులకు నోటు పుస్తకాలు పంపిణీ

పంగులూరు, మేజర్‌న్యూస్: మండలంలోని నూజిల్లపల్లి గ్రామంలో గల మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులకు ఆ గ్రామానికి చెందిన విశ్రాంత ఉపాధ్యాయు రాలు చిన్నం విజయలక్ష్మి నోట్ పుస్తకాలను పంపిణీ చేశారు. సుమారు తొమ్మిది వేల రూపాయలు విలువ కలిగిన నోట్ పుస్తకాలను గురువారం ఆమె విద్యార్థులకు పంచి పెట్టారు. అనేకమంది దాతలు విద్యార్థుల అభ్యున్నతి కోసం అనేక రకాలుగా సహకరిస్తున్నారని, విద్యార్థులు ఈ అవకాశాన్ని ఉపయోగించుకొని చక్కగా చదువుకోవాలని కోరారు. విద్యార్థులకు వివిధ రకాల నోట్ పుస్తకాలను అందజేసిన విజయలక్ష్మికి విద్యార్థులు తల్లిదండ్రులు గ్రామస్తులు పాఠశాల సిబ్బంది



కృతజ్ఞతలు తెలిపారు. దాత విజయలక్ష్మిని శాలువాతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కేమా వీరాంజనేయులు, లావణ్య, వి. ఏడుకొండలు, విద్యా కమిటీ చైర్మన్ మద్దినేని శోభ, పచ్చిపులుసు వెంకట నాగేశ్వరరావు, పెంట్యాల అచ్చారావు, లింగిశెట్టి శివయ్య, తదితరులు పాల్గొన్నారు.

# అధికారులను సన్మానించిన మానవతా సభ్యులు

దర్శి, మేజర్‌న్యూస్: గణతంత్ర దినోత్సవం సందర్భంగా 'ఉత్తమ సేవ' ప్రశంసాపత్రాలు అందు కున్న సర్కిల్‌ఇన్స్పెక్టర్ వై.రామారావు ఎస్‌టిఓయూ మల్లేశ్వరిని దర్శి మానవత స్వచ్ఛంద సేవా సంస్థ ప్రతినిధులు గురువారం ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సంస్థ చైర్మన్ దేవతి వరప్రసాదరావు, కన్వీనర్ ధనిరెడ్డి వెంకటరెడ్డి, అధ్యక్షులు చీదేళ్ల బసవయ్య, ప్రధాన కార్యదర్శి గొర్రెపాటి వేణు, విద్యా డైరెక్టర్ ఎస్.కె.ఖాదర్ మస్తాన్, ఎమర్జెన్సీ మెంబర్ రోశారావు, సంస్థ డైరెక్టర్స్ అన్నవరపు వెంకటేశ్వర్లు సంగు కొండలు, నంబూరి వెంకట్రావు, సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.





## 31నే పింఛన్‌లు పంపిణీ : కమిషనర్

ఒంగోలు, మేజర్‌న్యూస్: ఎన్‌టిఆర్ భరోసా జనవరి మాసం పింఛన్ ఈనెల 31న, తిరిగి ఫిబ్రవరి 2వతేదిన ఒంగోలు నగరంలో అందజేయనున్నట్లు నగరపాలక సంస్థ కమిషనర్ కె వెంకటేశ్వరరావు గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. ఫిబ్రవరి 1వతేది ఆదివారం వచ్చినందున ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొన్నారు. కాబట్టి నగరంలోని లబ్ధిదారులకు ఈనెల 31నే ఉదయం 6.30గంటల నుంచి సచివాలయ, నగరపాలక సంస్థ సిబ్బంది వారి ఇళ్ల వద్దకే వచ్చి ఫించన్‌లు అందజేస్తారని పేర్కొన్నారు. 31న ఫించన్ తీసుకోని వారు ఎవరైనా ఉంటే ఫిబ్రవరి 2వతేది తప్పని సరిగా అందుబాటులో ఉండాలని కోరారు. పింఛన్‌ల కోసం ఎవ్వరూ కార్యాలయాల వద్దకు తిరిగాల్సిన అవసరం లేదని సూచించారు.

## ఇంటి పన్నుల వసూల్లు పూర్తి చేయాలి ఎంపీడీవో ఈశ్వరమ్మ



కొనకనమిట్ల, మేజర్‌న్యూస్: పారిశుధ్యం పై ప్రత్యేక దృష్టి సారించాలనిమండల పరిషత్ అభివృద్ధి అధికారి డి ఈశ్వరమ్మ పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. మండలము లోని వాగుమడుగు గ్రామ పంచాయతీలో తనిఖీలు నిర్వహించారు. ఇంటి పన్ను వసూళ్లు వేగవంతం చేయాలన్నారు .పారిశుధ్య పనులు, ఐవిఆర్‌ఎస్ కాల్స్,పెన్షన్ , స్వామిత్వ, అభివృద్ధి పనులు పై చర్చించారు.వాగుమడుగు లోని డీప్ బోర్ వెల్ నీ పరిశీలించారు. యుపిఎస్ సర్వే త్వరగా పూర్తి చేయాలనీ ,స్వర్ణ పంచాయతీ పోర్టల్ నందు గత సంవత్సర ఇంటి పన్ను బకాయి మరియు ప్రస్తుత సంవత్సర ఇంటి పన్ను బకాయిలు ఆన్లైన్ చెల్లించు విధంగా సూచనలు జారిచేసారు.ఈ కార్యక్రమములో పంచాయతీ అభివృద్ధి అధికారి ఎ. శ్రీనివాసులు, సచివాలయము సిబ్బంది గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## విజయవంతంగా పశు వైద్య శిబిరాలు

పంగులూరు, మేజర్‌న్యూస్: ఈనెల 19వ తేదీ నుండి ప్రారంభమైన పశువైద్య శిబిరాలు మండలంలో విజయవంతంగా జరిగాయని పంగులూరు పశువైద్యశాల ఇన్చార్జ్ వైద్యులు డాక్టర్ మురళీకృష్ణ గురువారం తెలిపారు. గురువారంతో ముగిసిన ఈ వైద్య శిబిరాలు మండలంలోని అన్ని గ్రామాలకు చెందిన పశువులకు, గొర్రెలు, మేకలకు, కోళ్లకు వైద్యం చేసినట్లు ఆయన తెలిపారు. గురువారం పంగులూరులో జరిగిన పశువైద్యశిబిరంలో 523పశువులకు, సూడికట్టని రెండు పశువులకు, మూడు పశువులకు ఎద ఇంజక్షన్లు, 8 పెద్ద ఎలుక పాముల మందు, మూడు దూడలకు ఎలుక పాముల మందు, 500 గొర్రెలు మేకలకు ఎలుక పాముల మందు ఇచ్చామని చెప్పారు.

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

చీమకుర్తి, మేజర్‌న్యూస్: మండలంలోని ఆర్. ఎల్.పురం విద్యుత్ సబ్‌స్టేషన్‌లో గల 11కెవి పెరల్ లైన్ నందు నూతన విద్యుత్ లైన్ వేయుచున్నారు కనుక 11కెవి పెరల్ ఫీడర్ లో ఉన్న ఆర్.ఎల్.పురం మరియు పులికొండ పరిశ్రమల వినియోగదారులకు విద్యుత్ సరఫరాలో ఉదయం 10.00 నుండి సాయంత్రం 17.00గంటల వరకు అంతరాయం కలుగుతుంది.కావున విద్యుత్ వినియోగదారులు సహకరించాలని, విద్యుత్ శాఖ, చీమకుర్తి, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, ఆర్.మోహనరావు ఒక ప్రకటనలో తెలిపారు.

సూర్య www.suryaa.com
PRAKASAM ప్రకాశం | MARKAPURAM మార్కాపురం | BAPATLA బాపట్ల

# నేతన్నల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం

- నేతన్నలకు కూటమి ప్రభుత్వ శుభవార్త
- ఏప్రిల్ 1 నుంచి చేనేతలకు ఉచిత విద్యుత్
- నాలుగు లక్షల కుటుంబాలకు లబ్ధి
- ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు



మార్టూరు, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో చేనేత వృత్తిపై ఆధారపడి జీవనం సాగిస్తున్న నేతన్నల సంక్షేమమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు తెలిపారు. చేనేత రంగాన్ని ఆదుకునే దిశగా ఏప్రిల్ 1 నుంచి మగ్గాలకు ఉచిత విద్యుత్ పథకాన్ని అమలు చేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ పథకం కింద హ్యాండ్లూమ్ (చేనేత మగ్గం)లకు నెలకు 200 యూనిట్లు, పవర్‌లూమ్ (మర మగ్గాలు)లకు 500 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందించనున్నారు. ఈ నిర్ణయంతో రాష్ట్రవ్యాప్తంగా సుమారు 4 లక్షల మంది నేతన్నల కుటుంబాలకు ప్రత్యక్షంగా లబ్ధి చేకూరనుందన్నారు. విద్యుత్ చార్జీలు భారంగా మారడంతో గత కొన్నేళ్లుగా చేనేత రంగం తీవ్ర ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొందని ఎమ్మెల్యే ఏలూరి అన్నారు. ఆ పరిస్థితిని మార్చి, నేతన్నలకు ఆర్థిక భరోసా కల్పించేందుకే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం ఈ కీలక నిర్ణయం తీసుకుందని తెలిపారు. ఈ పథకం అమలుతో ప్రభుత్వంపై ఏడాదికి సుమారు రూ.85 కోట్ల మేర ఆర్థిక భారం పడినా, నేతన్నల భవిష్యత్తు దృష్ట్యా ఆ భారాన్ని భరించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. అదేవిధంగా, నేతన్నలకు సామాజిక భద్రత కల్పించే దిశగా 50 ఏళ్ల వయసు నుంచే నెలకు రూ.4 వేల పెన్షన్ అందిస్తున్నామని గుర్తు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఏలూరి చేనేత కార్మికుల సంక్షేమానికి పెద్దపీట వేస్తున్న కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. నేతన్నల జీవితాల్లో ఆశాభావం నింపేలా తీసుకున్న ఈ నిర్ణయం చేనేత రంగానికి నూతన ఉత్సాహం తీసుకువస్తుందని అన్నారు. రానున్న రోజుల్లో కూడా చేనేత రంగ అభివృద్ధి, నేతన్నల సంక్షేమం కోసం ప్రభుత్వం మరిన్ని చర్యలు చేపట్టనున్నట్లు ఆయన స్పష్టం చేశారు.



## ఘనంగా భీష్మ ఏకాదశి

కర్లపాలెం, మేజర్‌న్యూస్: భీష్మ ఏకాదశి ని పురస్కరించుకునిహరే రామ హరే కృష్ణ ఏకనామ సంకీర్తన పారాయణం గత 6 సంవత్సరాల నుంచి నిర్వహిస్తున్నామని గ్రామ పెద్ద ఉప్పె నరసింహారావు అన్నారు. కర్లపాలెం తెలగపాలెం రామాలయం ప్రాంగణంలో అర్చకస్వామి అగ్నిహోత్రం అప్పలాచార్యులు ఆధ్వర్యంలో శ్రీరామ భక్తులు ఏకనామ సంకీర్తన ను ప్రారంభించారు. ఈ సందర్భంగా అప్పలాచార్యులు, నరసింహారావు మాట్లాడారు .ఈ కార్యక్రమంలో ఉప్పె రాజ్యలక్ష్మి, అక్కిశెట్టి శ్రీకాంత్,వెంకటేశ్వరరెడ్డి ,గ్రామస్తులు పాల్గొన్నారు



## విద్యార్థులు చదువు, క్రీడల్లో ప్రతిభ

కర్లపాలెం, మేజర్‌న్యూస్: హైవెండు హైస్కూల్ విద్యార్థులు చదువు క్రీడలు రెండింటిలోను ప్రతిభాకనబరు చుచున్నారని మేనేజింగ్ డైరెక్టర్ మెండు సాయి మహేంద్రబాబు అన్నారు.ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు అభినందన సభ నిర్వహించారు. ఈ సందర్భంగా మహేంద్రబాబు మాట్లాడుతూ ఈనెల 26 ఫ్రైడ్ ఇంటర్నేషనల్ స్కూల్లో జరిగిన షూటింగ్ బాల్ సబ్ జూనియర్ బాపట్ల జిల్లాలో సెలక్షన్ విభాగంలో పాల్గొన్నారు. వీరిలో ఐదుగురు స్టేట్ మీట్ కి సెలెక్ట్ అయ్యారు .బి భాస్కర్, ఎస్ చరణ్, ఎం మహాలక్ష్మి, గీతిక, చందన వీరందరూ వచ్చే నెల ఫిబ్రవరి 14 15 తారీకుల్లో పల్నాడు జిల్లా సత్తెనపల్లి లో అంతర జిల్లా షూటింగ్ బాల్ ఛాంపియన్షిప్ లో పాల్గొంటారని తెలిపారు. వీరికి స్కూల్ యజమాన్యం అభినందనలు తెలిపారు.



## బాధితురాలికి అండగా మంత్రి గొట్టిపాటి

అద్దంకి, మేజర్‌న్యూస్: అనారోగ్యంతో బాధపడుతూ శస్త్రచికిత్స చేయించుకున్న మణికేశ్వరం గ్రామానికి చెందిన మూకిటి వెంకట శేషమ్మకు కూటమి ప్రభుత్వం అండగా నిలిచింది. రాష్ట్ర ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ ప్రత్యేక చొరవతో మంజూరైన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కును ఐటిడిపి నియోజకవర్గ అధ్యక్షుడు మరియు గ్రామ నేత షేక్ కరిముల్లా బాధిత కుటుంబానికి అందజేశారు. ఈ సందర్భంగా షేక్ కరిముల్లా మాట్లాడుతూ, పేద ప్రజల ఆరోగ్యం పట్ల మంత్రి గొట్టిపాటి రవికుమార్ ఎల్లప్పుడూ ప్రత్యేక శ్రద్ధ వహిస్తారని కొనియాడారు. శస్త్రచికిత్స నిమిత్తం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న వెంకట శేషమ్మ పరిస్థితిని మంత్రి దృష్టికి తీసుకెళ్లగా, ఆయన తక్షణమే స్పందించి సీఎం రిలీఫ్ ఫండ్ మంజూరు చేయించారని తెలిపారు. ఆపదలో ఉన్న వారికి అండగా నిలవడంలో తమ నాయకుడు గొట్టిపాటి ఎప్పుడూ ముందుంటారని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ నాయకులు అశోక్, ఆదినారాయణ, మాథ్యూస్, మౌలాలి, బల రామిరెడ్డి, రవి , అబ్బుల్లా, ఫకీర్, నాయకులు, పాల్గొన్నారు.

# శ్రీవారి లడ్డు తయారీ దోషులను కఠినంగా శిక్షించాలి: ఎమ్మెల్యే





అమృతలూరు(భట్టిప్రోలు) మేజర్‌న్యూస్: 'తిరుమల శ్రీవారి ప్రసాదాల తయారీలో ఉపయోగించిన నెయ్యిలో భారీ స్థాయిలో కల్తీ జరిగినట్లు దర్యాప్తు నివేదికలు వెల్లడించడం భక్తుల మనోభావాలను తీవ్రంగా దెబ్బతీసింది.'' అని రాష్ట్ర మాజీ మంత్రి, వేమూరు శాసనసభ్యులు నక్క ఆనందబాబు అన్నారు. అమృత లూరులో జరిగిన ఒక కార్యక్రమంలో మాట్లాడుతూ '2019 నుంచి 2024 మధ్యకాలంలో రసాయనాలతో తయారుచేసిన కల్తీ నెయ్యి సరఫరా చేసి ప్రసాదాల తయారీలో వినియోగించినట్లు విచారణలో నిర్ధారణ అయినట్లు సమాచారం వస్తోంది. మొత్తం సుమారు 59.71 లక్షల కిలోల కల్తీ నెయ్యి సరఫరా చేయబడినట్లు, దాంతో రూ 234 కోట్లకు పైగా ఆర్థిక నష్టం జరిగినట్లు లెక్కలు చూపుతున్నాయన్నారు.''ఈ నెయ్యి తయారీలో పాలు, వెన్న బదులు రసాయన పదార్థాలు మరియు వృక్ష ఆధారిత కొవ్వు పదార్థాలు ఉపయోగించినట్లు గుర్తించడం అత్యంత ఆందోళన కలిగించే విషయం మని ఎమ్మెల్యే అన్నారు.''టెండర్ నిబంధనల్లో మార్పులు చేసి సరఫరా ప్రమాణాలను సడలించడం వల్లే ఈ అవకతవకలకు అవకాశం కలిగిందని నివేదికలు సూచిస్తున్నాయన్నారు. ''తిరుమల వంటి మహా పవిత్రక్షేత్రంలో ఇలాంటి ఘటనలు చోటుచేసుకోవడం అత్యంత దురదృష్టకరమ న్నారు.ఈ వ్యవహారంపై పూర్తి స్థాయి పారదర్శక దర్యాప్తు జరిపి,బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు.ఈ సందర్భంగా మహిళలతో కలిసి భక్తులు శ్రీ అమృతేశ్వర స్వామి దేవాలయం వరకు ర్యాలీగా వెళ్లి,స్థానిక పూజారులతో కలిసి దేవాలయ శుద్ధి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వేమూరు నియోజకవర్గం మరియు అమర్తలూరు మండలం పరిధిలోని కూటమి నాయకులు, కార్యకర్తలు మరియు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## బుద్ధునితో నా ప్రయాణం నాటక ప్రదర్శన ఆహ్వానం






రేపల్లె, మేజర్‌న్యూస్: అభ్యుదయ ఆర్ట్స్ అకాడమీ వారి బుద్ధునితో నా ప్రయాణం తెలుగు నాటక ఆహ్వాన పత్రికలను ఆహ్వాన కమిటీ నాయకులు అంబేద్కర్ రిస్ట్ దారం సాంబశివరావు,దావా రమేష్ రామ్ జి లు గురు వారం ఆర్డిఓ ఎన్ రామలక్ష్మి డిఎస్పి ఆవుల శ్రీనివా సరావు లకు ఆహ్వాన పత్రికలను అందజేశారు ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ ఫిబ్రవరి రెండో తేదీన పట్నంలోని ఎంపీఏ హాలులో సాయంత్రం ఆరున్నర గంటలకు ప్రదర్శిస్తున్న బుద్ధునితో నా ప్రయాణం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఉచిత నాటక ప్రదర్శన తిలకించడానికి రావలసిందిగా స్థానిక ఆర్డీవో రామలక్ష్మికి, మండల తాసిల్దార్ ఎం శ్రీనివాసరావుకు కార్యనిర్వహకులు కరపత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో నాటక ప్రదర్శన నిర్వాహకులు బుద్దిస్ట్ సొసైటీ ఆఫ్ ఇండియా బాపట్ల జిల్లా అధ్యక్షులు న్యాయవాది దారం సాంబశివరావు, ది ఆది ఆంధ్ర నవ బుద్దిస్ట్ సొసైటీ కార్యదర్శి న్యాయవాది దోవ రమేష్ రాంజీ, దళిత సంఘం రాష్ట్ర నాయకులు బెజ్జం కిషోర్ బాబు పాల్గొన్నారు.



## సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ

మార్టూరు, మేజర్‌న్యూస్: పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు సిఫార్సు మేరకు అత్యవసర చికిత్స కొరకు ఎల్.ఓ.సి ద్వారా చెక్కులను ఏలూరి క్యాంపు కార్యాలయంలోకార్యాలయ ప్రతినిధులు అందజేశారు. పర్చూరు మండలం అన్నంబొట్లవారిపాలెం గ్రామానికి చెందిన బిరుదు రాహేలు రూ.49,319 చెక్కును, కారంచేడు మండలం దగ్గుబాడు గ్రామానికి చెందిన ముళ్ళ మున్నీ రూ.83,112 చెక్కును ఎమ్మెల్యే ఆదేశాలతో క్యాంపు కార్యాలయంలో లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు.

## నిజాంపట్నంలో శ్రీ వెంకటేశ్వర టౌన్‌షిప్ ప్రారంభం



నిజాంపట్నం, మేజర్‌న్యూస్: ఇల్లు నిర్మించుకునే ప్రతి వ్యక్తి జీవితంలో ఇల్లు ఒక్కసారే నిర్మిస్తాం అన్న నానుడి పదంతో తప్పకుండా పాటించాలని టిడిపి నాయకులు అనగాని శివప్రసాద్ తెలియజేశారు. ఈ సందర్భంగా నిజాంపట్నంలో జడ్పిటిసి సభ్యులు నారా సుబ్బయ్య నిర్మించిన శ్రీ వెంకటేశ్వర టౌన్ షిప్ వెంచర్ని గురువారం ఆయన ప్రారంభించారు. సుబ్బయ్య దంపతులు శివప్రసాద్ నీ పూలదండలు దృశ్యాలు వాళ్ళతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా శివప్రసాద్ మాట్లాడుతూ ఈ ప్లాట్లు కొనుగోలు చేసి కన్వర్షన్ చేయించి విద్యుత్ సదుపాయం, మరియు డ్రైనేజ్ సౌకర్యం, త్రాగునీరు, మంచి వాస్తు కలిగిన ప్లాట్లు అన్నారు. అంతేకాక నిజాంపట్నం లో ఇలాంటి ప్రాంతంలో రేపల్లె మెయిన్ రోడ్డుకు ఆనుకొని ప్లాట్లు నిర్మించబడటం ఆహ్లాదకరంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి గుడపాటి శ్రీనివాసరావు, రేపల్లె నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు కొలసాని రాము, టిడిపి నాయకులు తాతా ఏడుకొండలు, కేసన రామకృష్ణ, నాయుడు గోపి, మత్తి భాస్కరరావు, సొంటి శ్రీనివాసరావు, టౌన్ పార్టీ అధ్యక్షులు ఖాదరబాబు, ఏపీ సి ఎస్ అధ్యక్షులు నరేష్ యాదవ్, స్థానిక నాయకులు, పచ్చపట్ల గంగరాజు, పందరబోయిన శ్రీనివాసరావు, గాలి రాజు, కేసన బాబూరావు, నాయకులు, కార్యకర్తలు ,అభిమానులు పాల్గొన్నారు.



## అధికారులతో సమీక్ష సమావేశం

యద్దనపూడి, మేజర్‌న్యూస్: ఐ విఆర్ఎస్ సర్వేలో భాగంగా యద్దనపూడి ఎంపీడీవో కార్యాలయంలో డిప్యూటీ కలెక్టర్ లవన్న నియోజకవర్గ స్పెషల్ ఆఫీసర్ ఆయా శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. మంగళవారం నాడు జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ తహసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించింది. తెలిసిన విషయమే దీంట్లో భాగంగా డిప్యూటీ కలెక్టర్ సమీక్ష సమావేశంలో మాట్లాడుతూ ఆయా శాఖ అధికారులు పనితీరు మెరుగు పరుచుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎమ్మార్వో, పోలీస్, పంచాయతీ రాజ్‌శాఖ తదితర అధికారులు పాల్గొన్నారు.

# ఇసుక అక్రమ రవాణాపై ఉక్కుపాదం మోపాలి

## అనధికార యార్డులను ధ్వంసం చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశం



ఒంగోలు, మేజర్‌న్యూస్: ఇసుక అక్రమ రవాణా, అనధికార యార్డులపై ఉక్కుపాదం మోపాలని జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు ఆదేశించారు. గురువారం ఆయన అధ్యక్షతన ప్రకాశం భవనంలో జిల్లాస్థాయి ఇసుక కమిటీ సమావేశం జరిగింది. ఉమ్మడి జిల్లాలో స్టాక్ యార్డులోని పరిస్థితి, వినియోగదారులకు ఇసుక రవాణా అవుతున్న తీరుపై కలెక్టర్ ఆరా తీశారు. ఐవిఆర్ఎస్ ఫోన్ కాల్స్ ద్వారా ప్రభుత్వం సేకరించిన అభిప్రాయాలలో అసంతృప్తి వ్యక్తం కావటానికి గల కారణాలపై కలెక్టర్ చర్చించారు. ఇసుక అక్రమ రవాణా, బుకింగ్‌లో అక్రమాలు అరికట్టేందుకు ప్రత్యేకంగా కంట్రోల్ రూము ఏర్పాటు చేసి, ఈ విషయాలను ట్రాక్ చేయాలని అధికారులకు చెప్పారు. నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించే వాహనదారులపై భారీ జరిమానాలు విధించాలని ఆయన ఆదేశించారు. అనధికార యార్డులను ధ్వంసం చేయాలని, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ఇసుక విషయంలో ప్రజల్లో ప్రభుత్వం పట్ల సానుకూల దృక్పథం పెరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో గనుల శాఖ డిప్యూటీ డైరెక్టర్ రాజశేఖర్, ఇతర అధికారులు, యార్డు నిర్వాహకులు పాల్గొన్నారు.

# చెరువుల అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలి

## – మంత్రి నిమ్మలకు విన్నవించిన ఎమ్మెల్యే ముత్తుముల –



గిద్దలూరు, మేజర్‌న్యూస్: ఏపీ సచివాలయంలో రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి నిమ్మల రామ నాయుడుని గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి గురువారం ఉదయం మర్యాదపూర్వకంగా కలిశారు. గిద్దలూరు నియోజకవర్గంలోని చెరువుల అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని, పూడికలతో నిండిన చెరువులను అభివృద్ధి చేయటం ద్వారా పంట పొలాలకు భూగర్భ జలాలు సంవృద్ధిగా అందుతాయని రైతులకు మేలు చేసే చెరువుల అభివృద్ధికి సహకారం అందించాలని కోరారు. అదే విధంగా గిద్దలూరు పట్టణంలోని సగిలేరు వాగు మరమ్మత్తులకు ఇప్పటికే ప్రభుత్వానికి ప్రతిపాదనలు అందచేసినట్లు, సగిలేరు వాగు మరమ్మత్తులకు కూడా త్వరితగతిన నిధులు మంజూరు చేయాలని విన్నవించారు. సానుకూలంగా స్పందించిన మంత్రి చెరువులు, సగిలేరు వాగు అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు.




## మంత్రి సత్యకుమార్‌యాదవ్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన డాక్టర్ స్వర్ణగీత



పొదిలి, మేజర్ న్యూస్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి వై. సత్య కుమార్ యాదవ్‌ను గురు వారం రాష్ట్ర మెడికల్ కౌన్సిల్ సభ్యురాలు డాక్టర్ స్వర్ణ గీత మర్యాద పూర్వ కంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రికి ఆమె ఘనస్వాగతం పలికారు. అనంతరం మంత్రి సత్యకుమార్‌యాదవ్‌తో పాటు ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్‌కు డాక్టర్ స్వర్ణ గీత ప్రత్యేకం గా కలిశారు. వారికి శాలువాలు కప్పి, పూలబొకేలు అందించి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో వైద్య రంగం బలోపేతం, ప్రజలకు అందుతున్న ఆరోగ్య సేవలు మరియు మెడికల్ కౌన్సిల్ ద్వారా చేపట్టాల్సిన అభివృద్ధి కార్యక్రమాలపై చర్చించారు. రాష్ట్ర ప్రజలకు మెరుగైన వైద్యం అందించడంలో ప్రభుత్వం తీసుకుంటున్న చొరవను డాక్టర్ స్వర్ణగీత ఈ సందర్భంగా కొనియాడారు. ఈ కార్యక్రమంలో మెడికల్ కౌన్సిల్ ప్రతినిధులు మరియు ఇతర ముఖ్య నేతలు పాల్గొన్నారు.

## సామాజిక చైతన్యం కోసమే ఎన్ఎస్ఎస్ పాటుపడాలి: ప్రొఫెసర్ మూర్తి

ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఎన్ఎస్ఎస్ కో ఆర్డినేటర్ డాక్టర్ మండే హర్ష ప్రీతం దేవ్ కుమార్‌ను విశ్వవిద్యాలయం ఉప కులపతి ప్రొఫెసర్ డివిఆర్ మూర్తి అభిన అందించారు. జిల్లా కలెక్టర్ పి. రాజాబాబు చేతుల మీదుగా ఉత్తమ విశ్వవిద్యాలయం ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ హర్ష ప్రీతమ్ దేవ్ కుమార్‌ను ప్రశంసిస్తూ గణతంత్ర దినోత్సవం సందర్భంగా ప్రశంసా పత్రాన్ని బహుకరించారు. ఆ సంద ర్భాన్ని పురస్కరించుకొని విశ్వ విద్యాల యం యన్ యస్‌యస్ కో ఆర్డినేటర్ డాక్టర్ మండే హర్ష ప్రీతం దేవ్ కుమార్‌ను విశ్వ విద్యాలయం ఉప కులపతి ప్రొఫెసర్ డివిఆర్ మూర్తి అభినందనలు తెలియ జేశారు.







# ఆఫీసంతా ఖాళీ

## మేయర్ ఆకస్మిక తనిఖీలో బయటపడ్డ ఉద్యోగుల పనితీరు

ఒంగోలు కార్పొరేషన్,మేజర్‌న్యూస్: ఒంగోలు కార్పొరేషన్ మేయర్ గంగాడ సుజాత గురువారం ఉదయం కార్పొరేషన్ కార్యాయంలోని పలు విభాగాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆఫీసు సమయంలో పలువురు ఉద్యోగులు వారు ఉండాల్సిన సీట్లలో అందుబాటులో లేరు. దాదాపు అన్నీ సెక్షన్‌లలో ఖాళీ కుర్చీలు కనిపించాయి. ప్రధాన సీట్లలో ఉండాల్సిన అధికారులు ఎవ్వరూ అందుబాటులో లేక పోవడంతో ఆఫీసు అంతా ఖాళీగా కనిపించింది. సిబ్బంది కొంతమంది వారి పనులు వారు చూసుకుంటుండగా కీలకమైన సీట్లలో ఉండాల్సిన వారు వారి సీట్లలో అందుబాటులో లేక పోవడం పట్ల మేయర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉద్యోగుల పనితీరు మీద దృష్టి పెట్టాలని ఉన్నతాధికారులకు సూచించారు.

## మత్స్యకార సహకార సంఘం డైరెక్టర్‌గా గొల్లపోతు పేరయ్య



కొత్తపట్నం, మేజర్ న్యూస్: మండలం కే.పల్లె పాలెం గ్రామానికి చెందిన గొల్లపోతు పేరయ్య గురువారం విజయవాడ తుమ్మల పల్లి కళాక్షేత్రంలో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర మత్స్యకారుల సహకార సంఘాల సమైక్య లిమిటెడ్ డైరెక్టర్గా ఎన్నికవ్వటం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మత్స్యకారులకు నిజాయితీ పారదర్శకత బాధ్యతాయుతమైన విధానాలను పాటిస్తూ సంఘానికి మత్స్యకారులకు ప్రయోజనాలు కాపాడతారని తెలియజేశారు. వ్యక్తిగత లాభం కోసం నా పదవిని ఉపయోగించుకోకుండా సంఘ ప్రయోజనాలకు కృషి చేస్తానని తెలిపారు.

# రూ 14.34 కోట్లు మంజూరు

## యువ పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించాలి: జిల్లా కలెక్టర్



ఒంగోలు, మేజర్‌న్యూస్: జిల్లాలో పరిశ్రమలకు చెందిన వివిధ రకాల రాయితీలకు సంబంధించిన 171 క్లెయిమ్‌లకు గాను రూ.14.34కోట్లను మంజూరు చేశారు. సింగిల్ డెస్క్ పోర్టల్ ద్వారా అనుమతుల కోసం ధరఖాస్తులను ఎస్ఎల్ఏ సమయం వరకు వేచి ఉండకుండా త్వరితగతిన మంజూరు చేయవల్సిందిగా జిల్లా కలెక్టర్ పి. రాజాబాబు అధికారులను ఆదేశించారు. ర్యాంప్ స్కీం ద్వారా 9రకాల ఉదాహరణలను జిల్లాలో అన్నీ నియోజకవర్గాలలో కార్యక్రమాలను నిర్వహించాల్సిందిగా జిల్లా పరిశ్రమల అధికారిని ఆదేశించారు. జిల్లాల్లో జరుగుమిల్లి మండలంలో ఏర్పాటు చేయబోయే ప్రైవేటు పార్కులు ఏర్పాటు గురించి చర్చించారు. ప్రకాశం జిల్లాలో ఎక్కువగా ఉన్న గ్రానైట్ పరిశ్రమ గురించి గ్రానైట్ అసోసియేషన్ ప్రతినిధులతో చర్చించి, గ్రానైట్ పారిశ్రామిక వేత్తలు ఎదుర్కొంటున్న సమస్యలను మీద నివేదికను ప్రభుత్వానికి పంపించమని ఆదేశించారు. మద్దిపాడు మండలంలోని గుండ్లపల్లి గ్రోత్ సెంటర్‌లో పని చేసే కార్మికుల కోసం బస్ షెల్టర్‌ను నిర్మించమని, గ్రోత్ సెంటర్‌లో రోడ్లు, వీధి దీపాలు, సక్రమంగా ఉండేలా చర్యలు తీసుకోమని ఆదేశించారు

# జిల్లా ఉత్తమ ఏఈఆర్వోగా తహసీల్దార్ కృష్ణారెడ్డి



పొదిలి, మేజర్ న్యూస్: ఓటరు జాబితా సవరణ మరియు ఎన్నికల విధుల్లో అద్భుతమైన ప్రతిభ కనబరిచిన పొదిలి తాసిల్దార్ ఎన్.వి. కృష్ణారెడ్డికి జిల్లా స్థాయి ఉత్తమ ఏఈఆర్వో అవార్డు లభించింది. ఇటీవల జిల్లా జాయింట్ కలెక్టర్ రోనంకి గోపాలకృష్ణ చేతుల మీదుగా ఆయన ఈ పురస్కారాన్ని అందుకున్నారు. ఈ నేపథ్యంలో, గురువారం తాసిల్దార్ కార్యాలయంలో స్థానిక ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు ఆయనను మర్యాద పూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా విలేకరులు తాసిల్దార్‌కు పుష్పగుచ్ఛాలు అందజేసి, మిఠాయిలు తినిపించి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ తాసిల్దార్ కృష్ణారెడ్డి నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ, ప్రభుత్వ విధులను ఎంతో నిబద్ధతతో నిర్వహిస్తున్నారని కొనియాడారు.

జిల్లాస్థాయిలో ఈ అవార్డు రావడం పొదిలి ప్రాంతానికి గర్వ కారణమని, భవిష్యత్తులో ఆయన మరిన్ని ఉన్నత పురస్కారాలు అందుకోవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో పాల్గొన్న వారు ఈ అభినందన కార్యక్రమంలో వివిధ పత్రికల, మీడియా విలేకరులు పాల్గొన్నారు. తమను గౌరవించిన విలేకరులకు తాసిల్దార్ కృష్ణారెడ్డి కృతజ్ఞతలు తెలియజేశారు.

సూర్య www.suryaa.com
PRAKASAM ప్రకాశం | MARKAPURAM మార్కాపురం | BAPATLA బాపట్ల

# పాత జేసీ నిర్లక్ష్యం.. కొత్త జేసీపై ఆశలు

**మొదటి పేజీ తరువాయి** జిల్లా అధికారుల నిర్లక్ష్యం పట్ల ప్రజల్లో అసంతృప్తి రగులుతోంది. ఒక వైపు జిల్లా కలెక్టర్ రాజాబాబు పారదర్శకంగా పాలన అందిస్తూ.. క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ.. ప్రజల మన్ననలు పొందుతుంటే.. రెవెన్యూ సమస్యలను పరిష్కరించాల్సిన కింది స్థాయి అధికారులు మాత్రం పాత వాసన నుంచి బయట పడడం లేదు. నిన్నటి వరకు పని చేసి బదిలీ అయిన జెసి కూడా రైతుల భూ సమస్యలను పరిష్కరించడంలో విఫలమయ్యారనే విమర్శలను మూటగట్టుకొని వెళ్లారు. నేడు జాయింట్ కలెక్టర్‌గా కొత్తగా బాధ్యతలు చేపట్టనున్న కల్పనా కుమారిపై ప్రజలు ఎన్నో ఆశలు పెట్టుకొని ఉన్నారు.

కూటమి ప్రభుత్వం వచ్చీరాగానే గ్రామ గ్రామానా రెవెన్యూ సదస్సులు నిర్వహించింది. తమ సమస్యలు పరిష్కరించాలని రైతులు వేల సంఖ్యలో పిటిషన్లు సమర్పించారు. ఇవి కాకుండా ప్రతీ సోమ వారం కలెక్టరేట్‌లో వినతులుఅందుతూనే ఉన్నాయి. మ్యుటేషన్ సమస్యలు, భూముల విస్తీర్ణంలో తేడాలు, రెవెన్యూ రికార్డుల్లో తప్పులు, ల్యాండ్ పార్సిల్ విభజన, పాసుపుస్తకాలు ఇవ్వలేదన్న ఫిర్యాదులు ఇలా భూ సమస్యలతో సంబంధం ఉన్న దరఖాస్తులే వెల్లువలా వస్తున్నాయి. కానీ జాయింట్ కలెక్టర్ వాటిపై సరైన దృష్టి పెట్టకపోవడంతోడఎక్కడి సమస్యలు అక్కడే మిగిలిపోయాయి. పైగా జిల్లాలో రెవెన్యూ శాఖ పూర్తిస్థాయిలో నిర్లక్ష్య ధోరణితో వ్యవహరిస్తోందన్న ఆరోపణలు తీవ్రమవుతున్నాయి. ప్రభుత్వం రెవెన్యూ సమస్యలను ప్రక్షాళన చేసి ప్రజలకు వేగంగా న్యాయం చేయాలన్న ఉద్దేశంతో స్పష్టమైన మార్గదర్శకాలు జారీ చేసినా క్షేత్రస్థాయిలో ఆ ఆదేశాలకు ఎలాంటి విలువ లేకుండా పోయింది. తహసీల్దార్లు, వీఆర్వోలు, ఆర్ఐల వైఖరి ప్రజల సహనాన్ని పరీక్షిస్తోంది. రెవెన్యూ కార్యాలయాలకు వెళ్లిన రైతులకు సమస్య పరిష్కారం దూరంగా ఉండటమే కాకుండా, కనీసం సమాధానం చెప్పే బాధ్యత కూడా అధికారులు తీసుకోవడం లేదన్న విమర్శలు ఉన్నాయి.

ప్రకాశం జిల్లాలోని కనిగిరి, సీఎస్‌పురం, పామూరు,పొన్నలూరు, కొనకనమిట్ల, దొనకొండ, తాళ్ళూరు, పెద్దారవీడు, యర్రగొండపాలెం, పీసీ పల్లి, సీఎస్ పురం, వెలిగండ్ల వంటి మండలాల్లో రెవెన్యూ సమస్యలు తీవ్రంగా ఉన్నట్లు తెలుస్తోంది. భూ హద్దుల వివాదాలు, పాస్‌పుస్తకాల సవరణలు, వారసత్వ మార్పులు, ఫిర్యాదులు నెలల తరబడి పెండింగ్‌లోనే ఉండిపోతున్నాయి. ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తులు చేసినా ఫలితం లేకపోవడం, కార్యాలయాల చుట్టూ తిరిగినా ప్రయోజనం లేకపోవడం రైతుల్లో అసహనాన్ని పెంచుతోంది. కలెక్టర్ స్థాయి సమీక్షల్లో ఇచ్చిన ఆదేశాలు కాగితాలకే పరిమితమవుతున్నాయన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ప్రభుత్వం ఉద్దేశించిన పార దర్శక, ప్రజలకు అనుకూలమైన రెవెన్యూ పాలన క్షేత్రస్థాయిలో మాత్రం ఆచరణకు నోచుకోవడం లేదన్న అభిప్రాయం బలపడుతోంది. గత ప్రభుత్వ హయాంలో జరిగిన 'ఫ్రీ హోల్డ్' అక్రమాలు ఇప్పుడు దుమారం రేపుతున్నాయి. 2003కి ముందున్న అసైన్డ్ భూములకు 2023లో నిబంధనలకు విరుద్ధంగా శాశ్వత హక్కులు కల్పించిన వ్యవహారంపై కూటమి ప్రభుత్వం విచారణ చేపట్టింది. నిబంధనల ఉల్లంఘనలతో ఇచ్చిన హక్కులను పునఃసమీక్షించడంతో ఈ భూముల రిజిస్ట్రేషన్లపై నిషేధం కొనసాగుతోంది. ఫ్రీహోల్డ్ భూముల బదలాయింపులో పెద్దఎత్తున అవకతవకలు జరిగాయన్న ఆరోపణలు రెవెన్యూ శాఖ పనితీరును ప్రశ్నిస్తున్నాయి.

**కలెక్టర్ చెప్పినా.. అమలు కావడం లేదు**

రెవెన్యూ సమస్యలను ప్రక్షాళన చేసి త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్, జిల్లా రెవెన్యూ అధికారులు పదేపదే ఆదేశాలు జారీ చేస్తున్నా వాటి ప్రభావం మండల కార్యాలయాల వరకే పరిమితమవుతోంది. భూ వివాదాలు, పట్టాదారు పాస్‌బుక్ సవరణలు, ఆన్‌లైన్ నమోదు లోపాలు, ఫైళ్ల పెండింగ్,అన్నీ అలాగే ఉండిపోతున్నాయి. మండల కార్యాలయాలకు వెళ్లిన రైతులకు కనిపిస్తున్నది ఒక్కటే.. ఖాళీ కుర్చీలు, లేదా 'సార్ మీటింగ్‌కు వెళ్లారు' అనే ఒకే సమాధానం. గంటల తరబడి ఎదురు చూసినా ఫలితం లేకుండా వెనుదిరగాల్సి వస్తోందని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పొలం ఉన్నా పాస్‌బుక్‌లో పేరు లేదు.. పాస్‌బుక్ ఉన్నా ఆన్‌లైన్‌లో ఎక్కలేదు.. ఆన్‌లైన్‌లో ఉన్నా రిజిస్ట్రేషన్ కుదరడం లేదు.. ఇలాంటి వలయంలో చిక్కుకుని రైతు తన భూమిపైనే హక్కు కోసం తిరగాల్సిన దుస్థితి ఏర్పడింది.

**నేడు కొత్త జేసీ బాధ్యతలు స్వీకారణ**


జిల్లా జయింటు కలెక్టర్‌గా నేడు కల్పనా కుమారి బాధ్యతలు స్వీకరించనున్నారు. జిల్లాలో గత కొంత కాలంగా పరిష్కారం కాకుండా ఉన్న భూ సమస్యలపై ఆమె దృష్టి సారించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఆమె అయినా జిల్లాలో నెలకొన్న భూ సమస్యల పై దృష్టి సారించాలని ప్రజలు కోరుతున్నారు. గతంలో పనిచేసిన అధికారి మాదిరిగా కాకుండా, ప్రజల సమస్యలపై దృష్టి సారిస్తే ప్రభుత్వం అనుకున్న లక్ష్యం నెరవేరుతుందని పలువురు అభిప్రాయపడుతున్నారు.

# ఇంటి మీదకు వస్తావా.. రా తెలుస్తుంది

**మొదటి పేజీ తరువాయి** జరిగిన గ్రావెల్ విషయాన్ని భూతద్దంలో చూపిస్తూ బుర్రా మధుసూదన్ తనపై అసత్యాలు మాట్లాడారని అన్నారు. 863/1 సర్వే నెంబరులో రేవతి నే మహిళ దగ్గర హనుమంతరావు భూమిని కొనుగోలు చేశాడని చెప్పారు. అయితే లింగసముద్రం వైసిపి జడ్పిటిసి చెన్ను నళిని పద్మ ఆ భూమిని కబ్జా చేసేందుకు ప్రయత్నించడమే కాక, 70ఏళ్ల వయసున్న హనుమంతరావుపై దాడి చేసి ఎస్సీ ఎస్టీ కేసు పెట్టించారని గుర్తుచేశారు. 2023లో 8 ఎకరాల భూమిని ఫ్రీ హోల్డ్ చేయించి, కోట్ల విలువైన భూమిని కొట్టేసేందుకు జడ్పిటిసి ప్లాన్ చేశారని చెప్పారు. ఈ ప్రభుత్వంలో వారి ప్రయత్నాలకు అడ్డుకట్ట వేశానన్న కోపంతో, తనమీద అనవసరమైన ఆరోపణలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. ఈ వ్యవహారంలో పంచాయతీ కార్యదర్శి సస్పెండ్ కావడానికి జడ్పిటిసి ఫ్యామిలీయే కారణమన్నారు. నకిలీ పొజిషన్ సర్టిఫికేట్ తెచ్చుకొని, పెదపవనిలో పీర్లచావిడి స్థలాన్ని కూడా జడ్పిటిసి పద్మ ఆక్రమించేందుకు ప్రయత్నించగా ముస్లింలు అడ్డుకున్నారని ఎమ్మెల్యే తెలిపారు. తాను ముస్లింలకు న్యాయం చేసినందుకు తనపై కక్ష గట్టారన్నారు. ఆక్రమణలలో ఆరితేరిన జడ్పిటిసిని వెనకేసుకురావడం సిగ్గుపడాల్సిన విషయమని ఎమ్మెల్యే నాగేశ్వరరావు వ్యాఖ్యానించారు.

**బ్లీచింగ్ అమ్ముకున్న బుర్రా**

ఇక బుర్రా మధుసూదన్ అవినీతి గురించి ఎంత చెప్పినా తరగదని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ఎద్దేవా చేశారు. కనిగిరి ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు కక్కుర్తి తో బ్లీచింగ్ పౌడర్ కూడా అమ్ముకున్నారని, దాని కారణంగా ఒక అధికారి చనిపోయాడని ఎమ్మెల్యే ఆరోపించారు. కనిగిరిలో జడ్పిటిసిలకు డబ్బులు ఎగ్గొడితే, వారంతా మీడియా ముందుకు వచ్చింది నిజం కాదా అని ప్రశ్నించారు. హైదరాబాద్ మణికొండలో రియల్ ఎస్టేట్ వ్యాపారంలో మధుసూదన్ ఏయే ఘనకార్యాలు చేశాడో తనకు తెలుసన్నారు. నిజానిజాలు తెలుసుకోకుండా కళ్ళున్న కబోదిలా మాట్లాడడం మానుకోవాలని హెచ్చరించారు. బుర్రా వ్యక్తిగత విషయాల జోలికి వెళ్లేందుకు తనకు సంస్కారం అడ్డువస్తోందన్నారు. తన మౌనాన్ని చేతగానితనంగా తీసుకోవద్దన్నారు. తన ఇల్లు, ఆఫీసు ముట్టడిస్తానని బుర్రా ప్రగల్భాలు పలుకుతున్నాడని, ఒకసారి వచ్చి చూస్తే ఏం జరుగుతుందో తెలుస్తుందని ఎమ్మెల్యే నాగేశ్వరరావు వార్నింగ్ ఇచ్చారు. తమ పాలనలో ఇన్చార్జిలు అన్న పదమే లేదని స్పష్టం చేశారు. మధుసూదన్ ఇంకోసారి ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని ఎమ్మెల్యే హెచ్చరించారు. కందుకూరు నియోజకవర్గంలో ఏ గ్రామానికి వెళ్లినా అభివృద్ధి కనిపిస్తుందని, వైసీపీ నేతలకు కళ్ళు పనిచేస్తుంటే, అవన్నీ ప్రత్యక్షంగా చూడొచ్చని అన్నారు. రాబోయే మూడేళ్లలో ప్రజలకు మేలు చేసి, వారి ఆశీర్వాద బలంతో 2029 ఎన్నికల్లో మరోసారి గెలిచి చూపిస్తానని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో లింగసముద్రం మండల పార్టీ అధ్యక్షులు పూరిమెట్ల గురునాథం, పార్టీ నాయకులు పిడికిటి వెంకటేశ్వర్లు చిలకపాటి మధుబాబు చదలవాడ కొండయ్య, రాయపాటి శ్రీనివాసరావు, బెజవాడ ప్రసాద్ పాల్గొన్నారు.



## మాజీ సిఎం వైయస్ జగన్మోహన్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన పఠాన్ ఆసిఫ్ ఖాన్

సూర్య ప్రతినిధి, మార్కాపురం: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి గురువారం తాడేపల్లిలోని వైకాపా కేంద్ర కార్యాలయం నందు మర్యాదపూర్వకంగా కలిసిన ఆచార్య నాగార్జున యూనివర్సిటీ విద్యార్థి విభాగం అధ్యక్షులు, మార్కాపురం జిల్లా మార్కాపురం నియోజకవర్గ ఆర్టిఐ విభాగం అధ్యక్షులు పఠాన్ ఆసిఫ్‌ఖాన్. ఈ సందర్భంగా నాగార్జున యూనివర్సిటీలో విద్యార్థులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను మాజీ ముఖ్యమంత్రి దృష్టికి తీసుకొని వెళ్లగా తమ ప్రభుత్వం అధికారంలోకి రాగానే విద్యార్థుల సమస్యపై ప్రత్యేక దృష్టి వాటిని పరిష్కరించేందుకు కృషి చేస్తారని హామీ ఇచ్చారు. నాగార్జున విశ్వవిద్యాలయ అధ్యక్షునిగా నియమితులైనందున ఆసిఫ్ ఖాన్ మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అభినందించారు. కష్టకాలంలో పార్టీకి అండగా నిలిచిన ఏఒక్కరిని వైకాపా పార్టీ మర్చిపోదని పార్టీ బలోపేతానికి యువత సమిష్టిగా కృషి చేయాలని సూచించారు. అనంతరం ఆసిఫ్ ఖాన్‌ను మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి దృశ్యాలువతో సన్మానించారు.

## సిమెంట్ ప్లేట్లు ఏర్పాటు చేయాలి



ఉలవపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని కరేడు గ్రామంలో రోడ్డు బజార్ నందు నూతన డ్రైనేజీ ఏర్పాటు చేశారు నెలలు గడుస్తున్న దానిపైన ప్లేట్లు బిగించకుండా కాలయాపన చేస్తున్న అధికారుల తీరు సరైనది కాదని 139 బీసీ కులాల జేఏసీ రాష్ట్ర చైర్మన్, మాజీ ఎంపీటీసీ సభ్యుడు మిరియం శ్రీనివాసులు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలు డ్రైనేజీ దాటి ఇళ్లల్లోకి పోవాలన్న, పశువులు దాటాలన్న ఇబ్బందులు పడుతున్నా అధికారులు మాత్రం డ్రైనేజీ ఏర్పాటు చేశాం మాపని అయిపోయింది అన్నట్లుగా వ్యవహరిస్తున్నారు. పూర్తి నిధులు లేకుండా డ్రై నేజీ పనులకు అనుమతులు ఎలా ఇచ్చారని సగం పనులు చేసి సగం చేయకుండా ఉంటే ప్రజలు ఇబ్బందులు పడుతున్న విషయం తెలియదు అన్నట్లుగా వ్యవ హరిస్తున్నారని, ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి వెంటనే డ్రైనేజీపై సిమెంట్ ప్లేట్లు ఏర్పాటుచేసి ప్రజలకు ప్రమాదాలు లేకుండా చూడాలని శ్రీనివాసులు ప్ర భుత్వానికి విజ్ఞప్తి చేశారు.

## రహదారి భద్రతపై అవగాహన




ఉలవపాడు, మేజర్‌న్యూస్: ఉలవపాడులోని జాతీయ రహదారి పక్కనే గుణ హోటల్ సమీపంలో సీఐ అన్వర్ బాషా ఆధ్వర్యంలో రహదారి భద్రతపై వాహనచోదకులకు గురువారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ జాతీయ రహదారి మీద ఓవర్‌లో డుతో ఆటోలు ప్రయాణించకూడదని, ద్విచక్ర వాహన దారులు హెల్మెట్లు ధరించాలని, వాహన చోదకులు మ ద్యం తాగి వాహనాలు నడిపితే 10 వేల రూపాయలు జరిమానా లేదా జైలు శిక్ష అనుభవించాల్సి ఉంటుందని అవగాహన కల్పించారు. 18 ఏళ్లలోపు వారు వాహనాలు నడిపితే వాహన యజమాని మీద క్రిమినల్ కేసులు నమోదు చేస్తారని చెప్పారు. బైక్ ఆటోలకు సౌండ్ సిస్టమ్స్ పెట్టుకుంటే వాహనాలు సీజ్ చేస్తారని తెలిపారు.సిఐ వెంట ఎస్ఐ సుబ్బారావు ఉన్నారు.

## కల్తీ నెయ్యి పాపం వైసిపిదే

**మొదటి పేజీ తరువాయి** చూశారు. స్వామి వారి లడ్డు ప్రసాదం తయారీకి కల్తీ నెయ్యి వాడారని తేటతెల్లమైంది. మహా పాపం, అపరాధం, మహా అపచారానికి ఒడిగట్టారని దుయ్యబట్టారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత తిరుమలకు వచ్చిన నాలుగు ట్యాంకర్ల మీద అర్చకులకు, ఈవోకి అనుమానం వచ్చి నాలుగు ట్యాంకర్లను నమూనాలను సేకరించాలని ఆదేశాలిచ్చినట్టు గుర్తుచేశారు. దేవదేవుడికి చేసిన పాపాన్ని బయటపెట్టి ఇప్పటికైనా కలియుగ దైవమైన శ్రీ వెంకటేశ్వరస్వామి వారికి క్షమాపణలు చెప్పి చేసిన తప్పును ఒప్పుకోవాలని డిమాండ్ చేశారు.

# హాస్టల్‌ను తనిఖీ చేసిన ఎంపీడీవో స్వరూపరాణి

పంగులూరు, మేజర్‌న్యూస్: విద్యార్థినులు కష్టపడి చదువుకొని ఉన్నత స్థానాలు అధిరోహించాలని మండల అభివృద్ధి అధికారిణి కె.స్వరూపరాణి అన్నారు. మండలంలోని ముప్పవరం గ్రామంలోని బిసి బాలికల హాస్టల్ ను సందర్శించారు. హాస్టల్లో ఉంటున్న బాలికల వివరా లను, రికార్డులను పరిశీలించారు. హాస్టల్ విద్యార్థునుల యొక్క స్టడీకి సంబంధించి హాస్టల్ వార్డెన్‌కు పలు సూచనలు చేశారు. హాస్టల్ విద్యార్థు నులతో వ్యక్తిగతంగా మాట్లాడి హాస్టల్లో వసతులు, భోజనం గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎంపీడీవో స్వరూపారని మాట్లాడుతూ 10వ తరగతి పరీక్షలలో మంచి మార్కులు సాధించాలని



అన్నారు. ప్రభుత్వం విద్యార్థుల ఉన్నతి కోసం ఎన్నో కార్యక్రమాలను నిర్వహిస్తుందని, విలువలతో కూడిన విద్యను అభ్యసించి సమాజంలో ఉన్నతులుగా ఎదగాలని అభిలాషించారు. హాస్టల్‌లో ఉంటున్న విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని హాస్టల్ వార్డెన్‌ను ఆదేశించారు. ఈ కార్యక్రమములో హాస్టల్ వార్డెన్, పంచాయితీ కారదర్శి, గ్రామ సచివాలయ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వంలో అన్నివర్గాల సంక్షేమం: సర్పంచ్ మద్దిశెట్టి



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉపముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్ నాయకత్వంలోని టిడిపి జనసేన బిజెపి కూటమి ప్రభుత్వం పరిపాలనలో అన్నివర్గాల ఆర్థిక సంక్షేమ అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తున్నట్లు అందులో భాగంగా పశువులకు ఉచిత ఆరోగ్య శిబిరాలు నిర్వహిస్తున్నట్లు పశుపోషకులు సద్వినియోగం చేసుకోవాలని వెంగనగుంట సర్పంచ్ మద్దిశెట్టి శైలజ నరసింహ అన్నారు. గురువారం రాష్ట్రప్రభుత్వం పశుసంవర్ధక శాఖ అధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత పశుఆరోగ్య శిబిరాన్ని మండలంలోని వెంగనగుంట గ్రామంలో మద్దిశెట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా డిజిపేట పశువైద్యాధికారి డాక్టర్ షేక్ మునీర్ అధ్వర్యంలో పశువైద్య సిబ్బంది పశువులకు జీవాలకు వైద్యపరీక్షలు నిర్వహించి అవసరమైన వాటికి టీకాలు,ముందస్తు వ్యాధినివారణ మందులు అందజేసి పశుపోషకులకు ప్రభుత్వం అందిస్తున్న పథకాలను డాక్టర్ మునీర్ వివరించారు. అనంతరం సర్పంచ్ మద్దిశెట్టి,పలువురు నాయకులు మాట్లాడుతూ టిడిపి కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన తరువాత అన్నివర్గాల సంక్షేమాభివృద్ధికి ప్రాధాన్యత ఇచ్చి అనేక పథకాలు ప్రవేశపెట్టి అమలు చేస్తున్నట్లు అందులో భాగంగా పశురైతుల ఆర్థిక సంక్షేమానికి ప్రత్యేకంగా కృషిచేసి గ్రామాల్లో ఉచితంగా పశువులకు జీవాలకు వైద్యపరీక్షలు నిర్వహించి మందులు అందజేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మునీర్, సర్పంచ్ మద్దిశెట్టి శైలజ నరసింహ, పలువురు స్థానిక నాయకులు, పశువైద్యసిబ్బంది, పశు, జీవ పోషకులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కమిషనర్‌గా ఎంపికైన రామకృష్ణారెడ్డి



వెలిగండ్ల, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని మోటుపల్లి గ్రామానికి చెందిన గాలి తిరుపతిరెడ్డి మహాలక్ష్మి కుమారుడు గ్రూప్ 2 పరీక్షలో మున్సిపల్ కమిషనర్‌గా ఎన్నికైనారు. రామకృష్ణారెడ్డిని కనిగిరి నియోజకవర్గం ప్రజలు అభినందించారు. తల్లిదండ్రులు వెలిగండ్ల మండలం మోటుపల్లి గ్రామానికి చెందినవారు. ప్రస్తుతం తండ్రి గాలి తిరుపతిరెడ్డి మోటుపల్లి సర్పంచ్ గాలి రామకృష్ణారెడ్డి గ్రూప్ 2 పరీక్షల్లో 240.33 మార్కులు సాధించి మున్సిపల్ కమిషనర్‌గా ఎంపికైనందుకు గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. మారుమూల ప్రాంతం నుండి పెద్ద చదువులు చదివి ఉన్నత శిఖరాలకు ఎదిగిన రామకృష్ణను ఆదర్శంగా తీసుకొని కనిగిరి నియోజకవర్గం నుంచి మరి ఎందరో ఉన్నత శిఖరాలను చేరాలని మోటుపల్లి గ్రామ ప్రజలు తెలియజేశారు.



## ఏపీటీఎఫ్ ఆధ్వర్యంలో విద్యాశాఖ అధికారికి సన్మానం

చిన్నగంజాం, మేజర్ న్యూస్: చిన్నగంజాం ఏపీటీఎఫ్ మండల శాఖ ఆధ్వర్యంలో మండల రిసోర్స్ భవనంలో మండల విద్యాశాఖాధికారి బొల్లిముంత అజయ్ బాబుకు సన్మాన కార్యక్రమం జరిగింది. రిపబ్లిక్ డే సందర్భంగా బాపట్లలో కలెక్టర్ వినోద్ కుమార్ చేతుల మీదుగా ఉత్తమ ఎంఈఓ గా ప్రశంశాపత్రం అందుకున్న సందర్భంగా ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏపీటీఎఫ్ మండల శాఖ అధ్యక్షుడు రంగని శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయులకుఎల్లవేళలా అందుబాటులో ఉంటూ, సహనంతో, చిరునవ్వుతో సహకారం అందించే వారని ఈ సందర్భంగా ఆయన అన్నారు. ప్రాథమిక పాఠశాలల స్థాయిలో టాలెంట్ టెస్ట్ లు నిర్వహించి ఒక కొత్త ఒరవడిని సృష్టించారన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి బి.నాగరాజు, కె. బెన్హర్ పాల్, ఉషశ్రీ, వి. రవికుమార్, కె. మరియన్ బాబు, ఎం.ఆషిష్ కుమార్, సురేంద్ర, సునీల్, తదితరులు పాల్గొన్నారు.

## సమాజ సేవే సర్వేశ్వర సేవ




గిద్దలూరు, మేజర్‌న్యూస్: 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా మార్కాపురం జిల్లాలోని గ్లోబల్ హెల్ప్ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో మేరా భారత్ మహాన్ పురస్కారం అందుకున్న ఆర్ట్ ఆఫ్ లివింగ్ యోగా టీచర్ ప్రథమ స్వాతంత్ర్య సమరయోధుడు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి ఫౌండేషన్ బాధ్యులు బి.యస్.నారాయణరెడ్డి సంఘ సేవకులకి గురువారం కృష్ణవేణి టాలెంట్ పాఠశాల వారి ఆధ్వర్యంలో అభినందన సభ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విశ్రాంత ఉపవిద్యా శాఖ అధికారి ఎం.కాశి ఈశ్వరరావు హాజరై పాల్గొని మాట్లాడుతూ సమాజసేవయే సర్వేశ్వర సేవ మానవుడికి ప్రేమ సేవ రెండు రెక్కలు స్వచ్ఛందంగా నిస్వార్థమైన సేవలు అనాథ శవాలకు అంత్యక్రియలు ఆరోగ్యంగా ఉండాలని యోగా తరగతులు నిరుపేదలకు ఆశ్రయం కల్పిస్తూ ప్రతిసోమవారం రోజు కాశి నాయన ఆశ్రమం వద్ద భోజనాలు ఏర్పాటు మిగులు భోజనాల ఏర్పాటు పర్యావరణ పరిరక్షకొరకు మొక్కలు నాటడంనాటించడంలాంటి అనేక సేవా కార్యక్రమాలు చేపడుతూ చేస్తూ పదుగురి స్ఫూర్తిగా నిలుస్తున్నారు.పాఠశాల ప్రిన్సిపల్, ఉపాధ్యాయ సిబ్బంది శాలువాతో సత్కరించి జ్ఞాపికను అందజేసి అభినందనలు తెలిపారు. కార్యక్ర మంలో మానవతా సేవా సంస్థ అధ్యక్షులు సత్య నారాయణ రెడ్డి, గ్రంథాలయ అభివృద్ధి కమిటీ కార్యదర్శి ఫరూఖ్, పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



## తిరుమల లడ్డూ కల్తీకి నిరసనగా కనిగిరిలో సంప్రోక్షణ

కనిగిరి, మేజర్‌న్యూస్: వైసీపి పాలనలో తిరుమల శ్రీవారి లడ్డూలో జరిగిన కల్తీ ఘటన హిందూ మత విశ్వాసాలను తీవ్రంగా దెబ్బతీసిందని ఖండిస్తూ పట్టణంలోని అభయాంజనేయ స్వామి దేవస్థానంలో టీడీపి ఆధ్వర్యంలో ఆలయ శుద్ధి, సంప్రోక్షణ కార్యక్రమాలు నిర్వహించారు. సుప్రీంకోర్టు ఆధ్వర్యంలోని సిట్ దర్యాప్తులో నెయ్యి కల్తీ జరిగిందని, అదే నెయ్యితో శ్రీవారి లడ్డూలు తయారు చేసినట్లు బయటపడిందన్నారు. వైసీపీ పాలనలో టీటీడీ నిబంధనలను సడలించి తిరుమల పవిత్రతను భంగం చేశారని విమర్శించారు. ఇప్పటికైనా కల్తీకి బాధ్యులు తమ తప్పు ఒప్పుకుని శ్రీవారిని క్షమాపణ కోరాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపి రాష్ట్ర రైతు అధికార ప్రతినిధి రాచమళ్ళ శ్రీనివాసులు రెడ్డి, పార్లమెంట్ కార్యనిర్వాహక కార్యదర్శి తమ్మనేని వెంకటరెడ్డి, ముస్లిం మైనారిటీ సెల్ అధ్యక్షులు షేక్ అహ్మద్, వివిఆర్ మనోహరరావు, చీకటి వెంకట సుబ్బయ్య, సిహెచ్ తిరుపాలు, బుల్లా బాలబాబు, రహిమాన్, వాజిదా బేగం, తులసి, దొరసాని, పార్వతి, నారాయణమ్మ, కరాటపు స్వప్న తదితరులు ఉన్నారు.

## ఉపాధి హామీ పథకంలో అవకతవకలమయం




మార్టూరు,మేజర్‌న్యూస్: మార్టూరులో మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా నిర్వహించిన పనులలోని అవకతవకలను జిల్లా అధికారులు గుర్తించి రికవరీలు ప్రకటించారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయం వద్ద గురువారం అధికారులు మండల సామాజిక తనిఖీ ప్రజావేదిక నిర్వహించారు. కొన్ని గ్రామాలలో లోపాలు గుర్తించగా మరికొన్ని గ్రామాలలో అంచనాలకు మించి కొలతలు తీసి పనులు జరిపినట్లు బాపట్ల జిల్లా డ్వా మా పిడి విజయలక్ష్మి స్వయ ంగా తెలిపారు. వ లపర్ల గ్రామంలో చనిపో యిన వ్యక్తుల పేరిట 15 వేల రూపాయలు కూలి నగదు పంపిణీ జరిగినట్లు గుర్తించి నట్లు పిడి విజయలక్ష్మి తెలిపారు. మస్టర్ పొరపాట్లు గుర్తించామని పదివేల రూపాయలు రికవరీ విధించినట్లు ఆమె తెలిపారు. నాగరాజు పల్లి గ్రామంలో జరిగిన అవకతవకలకు 3,500 రూపాయలు, దర్శి గ్రామంలో 2000 రూపాయలు రికవరీలు విధించినట్లు ఆమె తెలిపారు. కార్యక్రమం లో ఏ.పీ.డి శివన్నారాయణ, క్వాలిటీ కంట్రోల్ అధికారి సతీష్, జిల్లా విజిలెన్స్ అధికారి చంద్రశేఖర్, ఎంపీడీవో శ్రీనివాసరావు, ఏపీఓ లక్ష్మీనారాయణ, ఎస్.ఆర్.పి. నాగరాజు ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.




## పోగొట్టుకున్న మనీపర్స్‌ను అప్పగించిన పోలీసులు

చీరాల, మేజర్‌న్యూస్: ఫంక్షన్‌కు కుటుంబ సభ్యులతో కలిసి ఊరికి వెళ్తూ ఆటోలో పర్స్ ను పోగొట్టుకున్న గృహిణికి పర్సు ను అప్పగించిచీరాల వన్‌టౌన్ పోలీస్ స్టేషన్ పోలీసులు మానవీయతకు నిదర్శనంగా నిలిచారు. వేటపాలెం గ్రామంలోని సాయిబాబా ఆర్చ్ వద్ద ఆటో ఎక్కిన గృహిణి, చీరాల బస్టాండ్ వద్ద దిగిన సమయంలో ఆటోలోనే తన మనీ పర్స్ ను మర్చిపోయింది. విషయం తెలుసుకున్న వన్‌టౌన్ పోలీసులు వెంటనే స్పందించి, కేవలం పది నిమిషాల్లోనే సంబంధిత ఆటోను ట్రేస్ చేసి గుర్తించారు.ఆ మనీ పర్స్‌లో రూ.5,000 నగదు, ఏటీఎం కార్డులు, ఇతర విలువైన వస్తువులు ఉండగా, వాటిని సురక్షితంగా గృహిణికి అప్పగించారు. ఈ సందర్భంగా వన్‌టౌన్ సీఐ సుబ్బారావు మనీ పర్స్‌ను బాధిత గృహిణికి అందజేశారు. పోలీసుల తక్షణ స్పందనతో నిజాయితీపై ప్రజలు ప్రశంసలు కురిపిస్తున్నారు.



## ఫేక్ పార్సిల్స్, కాల్స్ పట్ల అప్రమత్తంగా ఉండాలి: ఎస్సై నాగరాజు

కొమరోలు, మేజర్‌న్యూస్: సైబర్ నేరగాళ్లు చేసే ఫేక్ ఫోన్ కాల్స్‌తో పాటు ఫేక్ పార్సిల్స్‌తో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కొమరోలు ఎస్సై జె.నాగరాజు గురువారం గోపానిపల్లెలో నిర్వహించిన కార్యక్రమంలో తెలియజేశారు. అపరిచిత వ్యక్తులు ఫోన్ చేసి బ్యాంక్ అధికారులమని, మీ బ్యాంకుకు సంబంధించిన వివరాలు లేదా ఓటీపీ వివరాలు అడుగుతారని, అలా వచ్చిన కాల్స్ పట్ల అప్రమత్తంగా ఉండాలని పోలీసు సిబ్బంది ప్రజలకు అవగాహన కల్పించారు. బ్యాంక్ అధికారులు ఎవరు ఫోన్ ద్వారా సంప్రదించి మీ వివరాలు అడగరని తెలిపారు. ఇక మహిళలు వేధింపులకు గురవుతున్నట్లయితే వెంటనే పోలీసులను ఆశ్రయించి ఫిర్యాదు చేయవచ్చని అన్నారు. అలా ఫిర్యాదు చేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచి వేధింపులకు గురి చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసు సిబ్బంది తెలిపారు. ఇక మీకు బహుమతి గెలుచుకున్నారని మీకు పలాన సంస్థ బహుమతులు పంపిందని ఫేక్ పార్సెల్ వస్తుంటాయని, దానికి కొంత నగదు చెల్లించాల్సి ఉంటుందని మోసాలు జరుగుతున్నాయని ఇటువంటి వాటిని నమ్మి మోసపోవద్దని పోలీసులు ప్రజలను హెచ్చరించారు.

## ఓల్టేజి సమస్యకు చెక్



ఇంకొల్లు, మేజర్‌న్యూస్: ఇంకొల్లులోలో ఓల్టేజి సమస్యకు చెక్ పెట్టనున్నట్లు చీరాల డి.ఇ. జె.శ్రీనివాసులు తెలిపారు. ఇంకొల్లు మండలంలోని తహశీల్ధారు కార్యాలయంలో కొణికి గ్రామంలో విద్యుత్ సబ్ స్టేషన్ నిర్మాణానికి స్థల కేటాయింపు కోసం తహశీల్ధారు ఏ.వి.ఎస్ శ్రీనివాస్‌తో కలిసి మాట్లాడారు. స్థలం కేటాయిస్తే పనులు త్వరలో ప్రారంభిస్తామని డి.ఇ వివరించారు. ఇంకొల్లులో లో ఓల్టేజి పరిష్కారానికి 8 వి ట్రాన్స్‌ఫారం మంజూరైందని, సోమవారం ఏర్పాటు చేసేందుకు సిబ్బంది కృషి చేస్తున్నారని వివరించారు. ఇంకొల్లు ప్రాంతంలో కోల్డు స్టోరేజీలు, ఆటోనర్, పారిశ్రమలు ఉండటంతో లో ఓల్టేజి సమస్య ఉందన్నారు. త్వరలో సమస్య పరిష్కారిస్తామని డి.ఇ హామీ ఇచ్చారు. ఆయన వెంట విద్యుత్ సిబ్బంది ఉన్నారు.



## ప్రమాదంలో గాయపడిన కార్పెంటర్‌కు సాయం


వేటపాలెం, మేజర్‌న్యూస్: వేటపాలెం కార్పెంటర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన కార్పెంటర్ సాతా శ్రీను కుటుంబానికి అండగా నిలిచింది. ఎనిమిది నెలలుగా పూర్తి విశ్రాంతిలో ఉన్న శ్రీను కుటుంబాన్ని గురువారం కార్పెంటర్లు పరామర్శించి, తక్షణ సాయంగా అసోసియేషన్ తరపున రూ.17 వేల ఆర్థిక సాయం అందజేశారు. సీనియర్ కార్పెంటర్ సోమన హనుమంతరావు మాట్లాడుతూ, కార్పెంటర్ల ఐక్యతకు ఇది నిదర్శనమన్నారు. కార్యక్రమంలో గాదె శ్రీను, ఎన్.భగవాన్ రెడ్డి, జి.సుభాని, కోనేటి రజనీకాంత్, పసుపులేటి ప్రసాద్, షేక్ సుభాని పాల్గొన్నారు.

## జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వంలోనే ల్యాండ్ చోరీ



భట్టిప్రోలు మేజర్‌న్యూస్: పేద రైతుల భూములను చోరీ జరిగింది గత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలోనే నని జనతా రాష్ట్ర అధ్యక్షులు తాతా సాయి బాబు అన్నారు. గురువారం భట్టిప్రోలు విలేకరులతో ఆయన మాట్లాడుతూ జగన్ మోహన్ రెడ్డి అవనిగడ్డ అనంతపురం బహిరంగ సభలలో సర్వీస్ ఈ నామ్ భూమికి రిజిస్టర్ ఆర్డర్ ఇస్తున్నామని మా ట తప్పడం విచారకరమన్నారు. పేద రైతులను మోసం చేశారని అదేవిధంగా పాస్ పుస్తకాలపై చక్రవర్తి లాగా,రాజు లాగా జగన్మోహన్ రెడ్డి బొమ్మ వేసుకోవడం ప్రజాస్వామ్య హక్కులకు విరుద్ధమన్నారు.

సూర్య www.suryaa.com
PRAKASAM ప్రకాశం | MARKAPURAM మార్కాపురం | BAPATLA బాపట్ల





## పిఎం సూర్యఘర్, కుసుమ్ పథకాల అమలుపై పత్యేక దృష్టి సారించాలి

ఒంగోలు, మేజర్‌న్యూస్ : పీఎం సూర్యఘర్, పి.ఎం.కుసుమ్ పథకాలపై మరింత దృష్టి సారించి గణనీయమైన పురోగతి సాధించాలని జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు స్పష్టం చేశారు. ఈ దిశగా అవసరమైన చర్యలను వేగవంతం చేయాలని అధికారులకు ఆయన దిశా నిర్దేశం చేశారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ గురువారం రాష్ట్ర సచివాలయం నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ప్రకాశం భవన్ నుంచి కలెక్టర్‌తో పాటు వివిధ శాఖల ఉన్నతాధికారులు హాజరయ్యారు. కేంద్ర ప్రభుత్వ ప్రాయోజత పథకాలతో పాటు ఎం.ఎస్.ఎం.ఈ పార్కులకు, ప్రభుత్వ ఆసుపత్రులకు అవసరమైన స్థలాల కేటాయింపు, ప్రభుత్వం అందిస్తున్న వివిధ సేవలపై ప్రజల్లో సానుకూల దృక్పథం, తదితర అంశాలపై జిల్లాల వారీగా విజయానంద్ సమీక్షించారు. అనంతరం ఆయా అంశాలపై జిల్లా అధికారులతో కలెక్టర్ చర్చించారు. సీఎం సూర్యఘర్, కుసుమ్ పథకాలతో పాటు ఐ.వి.ఆర్.ఎస ఫోన్ కాల్స్ ద్వారా ప్రభుత్వం చేస్తున్న సర్వేలో ప్రజల్లో సానుకూల దృక్పథం మరింత పెరిగేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ సిపిఓ సుధాకర్ రెడ్డి, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.



## అమ్మ భాషకు వందనం

**మొదటి పేజీ తరువాయి** చిన్ననాటి నుంచే తెలుగు పట్ల గౌరవం పెంచితేనే రేపటి పాలనలో, ప్రజాసేవలో విలువలు నిలుస్తాయి. తెలుగు పరిరక్షణకు ప్రభుత్వం పూర్తి మద్దతుగా నిలుస్తుంది" అని స్పష్టం చేశారు. ప్రభుత్వ ఉత్తర్వులను (జీవోలు) కూడా తెలుగులోనే జారీ చేసేలా ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు నిర్ణయం తీసుకున్న విషయాన్ని ఈ సందర్భంగా ఆయన ప్రస్తావించారు. ఆంధ్ర సారస్వత పరిషత్తు అధ్యక్షులు గజల్ శ్రీనివాస్ మాట్లాడుతూ, భాష పరిరక్షణ ఉద్య మాలకు ప్రభుత్వ సహకారం కీలక మని, బాలల ప్రపంచ తెలుగు మహా సభలు ఆ దిశగా ఒక చారిత్రక ప్రయత్నమని అన్నారు. తెలుగు భాషను విద్యా విధానాల్లో, ప్రజా జీవనంలో మరింత లోతుగా ప్రవేశ పెట్టాలన్న లక్ష్యంతో ఈ కార్యక్రమం రూపుదిద్దుకుందన్నారు. ఈ సంద ర్భంగా మహాసభల నిర్వహణ తీరు ను వివరించారు. 16 ఏళ్ల లోపు బాల బాలికలు ఇందులో పాల్గొంటార న్నారు. రాష్ట్రపతి, ఐదు రాష్ట్రాల గవర్నర్లు, రెండు తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు ఈ మహాసభల్లో పాల్గొనేలా ప్రణాళిక రూపొందిస్తున్నా మన్నారు. రాష్ట్రపతిని ఆహ్వానించే విషయంలో సహకరించాలని మంత్రి సత్యకుమార్‌ను ఆయన కోరారు. ఈ మహాసభలకు చాలా సమయం ఉన్నందున సాంస్కృతిక కార్యక్ర మాలు, అవధానం, నాటకాలు, కవి సమ్మేళనం వంటి రంగాలలో పిల్లల్లో ని ప్రతిభను వెలికి తీసేందుకు అవస రమైన శిక్షణ ఇవ్వాలని ఉపాధ్యా యులకు, తల్లిదండ్రులకు పిలుపుని చ్చారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ మాట్లా డుతూ 'భాషను కాపాడటం అంటే సంస్కృతిని, రాష్ట్ర స్వాభిమానాన్ని కాపాడటమే. గతంలో తెలుగు ప్రాధాన్యాన్ని విస్మరించిన విధానాలకు భిన్నంగా, ఇప్పుడు భాషకు గౌరవం ఇచ్చే పాలన కొనసాగుతోందన్నారు. ఈ మహాసభల నిర్వహణకు అవసర మైన సహాయ సహకారాలు పూర్తి స్థాయిలో అందిస్తామన్నారు. స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ చైర్మన్ పట్టాభి రామ్ మాట్లాడుతూ తెలుగు ప్రజలు నేడు ప్రపంచవ్యాప్తంగా విస్తరించి నట్లు చెప్పారు. తెలుగు భాషను గౌరవించుకుంటూ దాని వారసత్వాన్ని కొనసాగించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. జిల్లా కలెక్టర్ రాజాబాబు మాట్లాడుతూ 50కి పైగా దేశాల నుంచి పిల్లలు, పలువురు ప్రభుత్వ పెద్దలు పాల్గొనే ఈ మహాసభలకు ఒంగోలు నగరం ఆతిథ్యం ఇవ్వటం సంతోషంగా ఉందన్నారు. వీటిని దిగ్విజయంగా నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లపై ఇప్పటినుంచే దృష్టి సారిస్తామన్నారు. ఈ కార్యక్ర మంలో డీఎంహెచ్‌వో వెంకటేశ్వర్లు, ఒంగోలు ఆర్డీవో లక్ష్మీప్రసన్న, పాఠ శాల యాజమాన్యం, పలువురు కవులు, సాహిత్య ప్రియులు పాల్గొన్నారు.

# కూటమి పాలనలో అభివృద్ధి పరుగులు

### రూ.1.60 కోట్లతో అభివృద్ధి పనులకు భూమి పూజ చేసిన ఇన్‌ఛార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి

దర్శి, మేజర్‌న్యూస్: మడమ తిప్పడం మాట మార్చడం టిడిపి బ్లడ్‌లోనే లేదని దేశానికి సంక్షేమాన్ని పరిచయం చేసిన టిడిపిని 1953 నుంచి అద్భుతమైన సంక్షేమ కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని దర్శి నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ అన్నారు. దర్శి మున్సిపల్ పరిధిలో గురువారం సాయంత్రం దర్శి తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ అధికారులతో కలిసి వివిధ అభివృద్ధి పనులకు భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ లక్ష్మీ మాట్లాడుతూ స్వర్గీయ ఎన్టీఆర్ స్ఫూర్తిగా తీసుకొని సంక్షేమ అభివృద్ధిలో బండిగా చంద్రబాబు ముందుకు నడిపిస్తున్నారని దేశంలో అభివృద్ధి సంక్షేమానికి బ్రాండ్ అంబాసిడర్ సిపిఎన్ అని ఆయన ఎప్పుడూ ఒక ట్రెండ్ సెట్టర్ చేస్తారని ఆమె అన్నారు కల్తీ నెయ్యి కోడి కత్తి కల్తీ మద్యానికి బ్రాండ్ అంబాసిడర్ లో టీం 11 అని డాక్టర్ లక్ష్మీ అన్నారు. ప్రజల అభివృద్ధి సంక్షేమం మౌలిక సదుపాయాల కల్పన ధ్యేయంగా దర్శి పట్టణాన్ని సుందరంగా తీర్చే దిద్దే లక్ష్యంగా ముందుకు వెళుతున్నాను అన్నారు. కుల, వర్గ వైశాల్యాలకుతీతంగా ప్రజలందరికీ అవసరాలు తీర్చే లక్ష్యంగా మన కూటమి ప్రభుత్వం పాలన సాగిస్తుందన్నారు. 19 నెలల కూటమి పాలనలో





అభివృద్ధి సంక్షేమం రెండు కళ్ళుగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ఐటీ విద్యాశాఖామాత్యులు నారా లోకేష్ బాబు మన మున్సిపల్ శాఖ మాత్యులు నారాయణ పట్టణాల లో మౌలిక సదుపాయాల కల్పనకు పెద్దపీట వేస్తున్నారు అన్నారు. అందులో భాగంగానే నగర పంచాయతీగా ఉన్న దర్శిని గ్రేడ్ 3 మున్సిపాలిటీగా తీర్చిదిద్దుకున్నామన్నారు. అందులో భాగంగానే ఏడు కోట్లతో అభివృద్ధి కార్యక్రమాలు పరుగులు తీస్తున్నాయన్నారు. గత ఐదేళ్లు దర్శి పట్టణాన్ని వర్గ వైశ్యామ్యాలతో అభివృద్ధిని పట్టించుకోకుండా గత వైసిపి పాలకులు వదిలేసారని విమర్శించారు. కులాల మధ్య చిచ్చు పెట్టడం, అభివృద్ధిని అడ్డుకోవడం, చిన్నదానికి గొడవలు సృష్టించడం వైసిపి వెన్నతో పెట్టిన విద్య అన్నారు. మన కూటమి ప్రభుత్వం ఏర్పడ్డ తర్వాత దర్శి పట్టణంలో టిటిడి కళ్యాణ నిర్మాణం, రోడ్లు, డ్రైన్ల నిర్మాణాలు, ఎలక్ట్రిసిటీ పునరుద్ధరణ మెరుగైన విద్యుత్ కోసం సబ్ స్టేషన్ నిర్మాణం, కోల్డ్ స్టోరేజీ, డిగ్రీ కాలేజీ ఇంటర్నేషనల్ డ్రైవింగ్ స్కూల్, మినీ స్టేడియం నిర్మాణం, త్వరలో అన్న కాంటీన్ ఏర్పాటు ఇలా అభివృద్ధి పరుగులు తీస్తుందన్నారు. దర్శి పట్టణాన్ని మోడల్ సిటీగా తీర్చి దిద్దే లక్ష్యంగా అడుగులు వేస్తున్నానని ఆమె వివరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే నారశెట్టి పాపారావు టిడిపి యువ నాయకులు డాక్టర్ కడియాల లలిత్ సాగర్ మున్సిపల్ చైర్మన్ నారపు శెట్టి పిచ్చయ్య కమిషనర్ మహేష్ కూటమి నాయకులు పాల్గొన్నారు.

## ఉపాధి శ్రామికుల డబ్బు కాజేస్తున్నా పట్టదా..!

కొండపి, మేజర్‌న్యూస్: మండలంలో జరుగుతున్న ఉపాధి హామీ పథకం పనులు అవినీతికి అడ్డాగా మారింది. కూలీలకు చెందాల్సిన నిధులు ఆయా గ్రామాల నాయకులు ఉపాధి హామీ పథకంలోని అధికారులు క్షేత్రస్థాయి సిబ్బంది దోచుకుంటున్నారు కంచె చేను మేస్తుంది అన్న చందంగా అవినీతిని నిరోధించి పథకాన్ని పేదలకు పారదర్శకంగా అందించాల్సి అధికారులే ఇందుకు పూర్తి సహాయ సహకారాలు అందిస్తున్నారని గ్రామాల్లో బహిరంగ విమర్శలు గుప్పుమంటు న్నాయి. మండలంలో జరిగిన ఉపాధి హామీ పనులపై సామాజిక తనిఖీలు నిర్వహిస్తుండగా భారీగా అవినీతి అక్రమాలు వెలుగు చూస్తున్నాయి. ఉపాధి హామీ పనులకు రాకుండానే వచ్చినట్లుగా మస్టర్లు వేసుకొని భారీగా నిధులు దోచుకున్నట్లు సామాజిక తనిఖీలో బయలు పడుతున్న సంఘటనలు వెలుగు చూస్తున్నాయి. క్షేత్రస్థాయి సిబ్బంది తమకు అనుకూలం అయిన కూలీల పేర్లతో మస్టర్ వేసి వచ్చిన కూలీ డబ్బులను నలభై శాతం కూలీలకు అరవై శాతం ఫీల్డ్ అసిస్టెంట్‌లు వసూలు చేస్తున్నారు. జాబ్ కార్డ్ 0804200901420420 నంబర్ కలిగిన వ్యక్తి ఒంగోలులో ఉంటున్నారు. వీరు పనికి వెళ్ళకుండానే వెళ్ళినట్లు మస్టర్ వేసి రోజుకి రెండు వందలు పైన కూలీ వచ్చే విధంగా చేశారు. 0804201101701074601011 3 నంబర్ కలిగిన వ్యక్తి రోజు పనికి వెళ్లినా కొన్నిరోజులు మస్టర్ లేదు ఉన్న రోజులు కూలీ వంద రూపాయలు వేస్తున్నారు. ఇంతటి భారీ స్థాయిలో అవినీతి జరగడానికి పిఒ, ఏపిఒల సహకారం ఎంతైనా ఉందంటున్నారు. గ్రామాల్లో తనిఖీలు నిర్వహించి అవినీతిని అడ్డుకోవాలని కోరుతున్నారు.

# ఆధునాతన సాంకేతికతను వినియోగించుకోవాలి

### కేసుల దర్యాప్తులో వేగం పెంచాలి
### మహిళా భద్రత, రక్షణకు తొలి ప్రాధాన్యతనివ్వాలి
### కందుకూరు, మార్కాపురం సబ్ డివిజన్ పోలీసు అధికారుల సమీక్షలో ఎస్పీ వి.హర్షవర్ధన్‌రాజు

ఒంగోలు, మేజర్‌న్యూస్: పెండింగ్ కేసులలో దర్యాప్తును వేగవంతం చేసి, కేసుల దర్యాప్తులో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థవంతంగా వినియోగించాలని జిల్లా వి.హర్షవర్ధన్‌రాజు సూచించారు. ఉమ్మడి ప్రకాశం, మార్కాపురం జిల్లాలోని మార్కాపురం, కందుకూరు సబ్‌డివిజన్‌ల కు చెందిన డీఎస్పీలు, సీఐలు, ఎస్సైలతో గురువారం జిల్లా పోలీసు కార్యాలయంలో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో ఎస్పీ ముఖ్యంగా గ్రేవ్, నాన్‌గ్రేవ్ కేసులు, హత్య కేసులు, ప్రాపర్టీ కేసులు, పోక్సో కేసులు, పెండింగ్‌లో ఉన్న నాన్‌బెయిలబుల్ వారెంట్లు, రోడ్డు ప్రమాదాలు, దేవాలయాల వద్ద భద్రతా ఏర్పాట్లు, ఆయా సబ్‌డివిజన్‌లలోని సీసీ కెమెరాల పనితీరు, ఎన్ఫోర్స్మెంట్, ఇతర అంశాలపై సమగ్రంగా సమీక్షించారు. ఈ సమావేశంలో గ్రేవ్ కేసుల విచారణను వేగవంతం చేసి, శాస్త్రీయ పద్ధతుల్లో ఆధారాలు సేకరించి ముద్దాయిలను అరెస్ట్ చేయాలని, ఆర్ఎఫ్ఎస్ఎల్, ఎఫ్ఎస్ఎల్ రిపోర్టులు త్వరగా తెప్పించి నిర్ణీత సమయంలో కోర్టులో ఛార్జ్‌షీట్ దాఖలు చేయాలని ఎస్పీ సూచించారు. మహిళలపై జరిగే నేరాలు, పోక్సో కేసుల్లో దర్యాప్తు వేగవంతం చేసి నిర్ణీత గడువులో ఛార్జ్ షీట్ వేయాలని, భాదితులకు న్యాయం అందేవిధంగా చూడాలన్నారు. జిల్లాలో పాతముద్దాయిలపై నిఘా పెట్టాలని, ప్రతి పోలీస్ స్టేషన్ల పరిధిలో ఎన్ఫోర్స్మెంట్



పెంచి అసాంఘిక, చట్టవ్యతిరేక కార్యకలాపాలపై ఉక్కుపాదం మోపాలని, నిరంతర వాహన తనిఖీలు చేపట్టాలని, గతంలో కంటే రోడ్డు ప్రమాదాల సంఖ్య తగ్గించేందుకు ఇంకా ప్రత్యేకమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రోడ్డు ప్రమాదాలను తగ్గించేందుకు ఇతర ప్రభుత్వ విభాగాలతో సమన్వయం చేసుకుని బ్లాక్ స్పాట్స్‌ను పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని, హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని, అలాగే రోడ్డు భద్రతా నియమాలపై వాహనదారులకు అవగాహన కల్పించాలని సూచించారు. సైబర్ నేరాలు, మాదక ద్రవ్యాల అనర్థాలు, రోడ్డు ప్రమాదాల నియంత్రణ, బాల్య వివాహాలు, గుడ్ టచ్-బ్యాడ్ టచ్ తదితర అంశాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించి ప్రజల్లో చైతన్యం తీసుకురావాలని సూచించారు. కెమెరాలు, డ్రోన్‌ల ప్రాముఖ్యతను ప్రజలకు తెలియచేసి ఏర్పాటు చేసే విధంగా చూడాలని, ఫ్రెండ్లీ పోలీసింగ్ విధానాన్ని పాటిస్తూ పోలీస్ స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదుదారులతో స్నేహపూర్వకంగా మెలిగి వారి ఫిర్యాదులను స్వీకరించి జవాబుదారీగా ఉండాలన్నారు. బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవిస్తే అలాంటి వారిపై కేసులు నమోదు చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో మార్కాపురం డిఎస్పీ యు. నాగరాజు, కందుకూరు డిఎస్పీ సిహెచ్ వి. బాలసుబ్రమణ్యం, ఎస్బి డిఎస్పీ చిరంజీవి, డిసిఆర్బీ ఇన్స్పెక్టర్ దేవప్రభాకర్, ఎస్బి ఇన్స్పెక్టర్ శ్రీనివాస రావు, ఐటీ కోర్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వరరావు, సబ్ డివిజన్ సిఐలు ఎస్ఐలు పాల్గొన్నారు.

# సంఘాల బలోపేతానికి ఈ నారి వ్యవస్థ కీలకం

ఇంకొల్లు, మేజర్‌న్యూస్: ఇంకొల్లు మండల వెలుగు కార్యాలయం లో ఈ నారి, కమ్యూనిటీ రిసోర్స్ పర్సన్ లకు శిక్షణ కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ కె .రవి కుమార్ మాట్లాడుతూ రాబోవు రోజుల్లో స్వయం సహాయక సంఘాలు ను ఆర్థికంగా బలోపేతం చేయడానికి, మహిళల జీవనోపాదుల కల్పన, ఆర్థిక అక్షరాస్యత పై అవగాహన కల్పించాల్సిన పూర్తి బాధ్యత ఈ నారి ల మీద ఉందన్నారు. ప్రతి 10 సంఘాలకు ఒక ఈ నారి పని చేయాలన్నారు. అసిస్టెంట్ ప్రాజెక్ట్ మేనేజర్ బి. అనురాధ మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమం



అభివృద్ధి పథకాల పై మహిళలకు అవగాహన కల్పించుటకు ఈనారి వ్యవస్థ ఎంతో దోహదపడుతుందన్నారు. శిక్షణా కార్యక్రమంలో ఉన్నతి ఏ.పి.ఎం ఫణి బాబు మాట్లాడుతూ ఉన్నతి అనేది ఎస్సీ, ఎస్టీ నిరుపేద కుటుంబాల వారికి జీవనోపదులు కల్పించి వారిని పేదరికం నుండి బయటకు తీసుకురావటం సెర్ప్ ద్వారా అమలు జరుగుతుందన్నారు. ఈ విషయాన్ని అన్ని సంఘాలకు తెలియచేయ వలసిన బాధ్యత ఈ నారి తీసుకోవాలని సూచించారు. గతం లో తీసుకొన్న లోన్స్ అన్ని సక్రమముగా చెల్లించాలని తెలిపారు. అలా చెల్లిస్తేనే సున్నా వడ్డీ వర్తిస్తుందని తెలిపారు. కార్యక్రమంలో సి.సిలు డి అశోక్‌కుమార్, చిన్ని రాజశేఖర్, పి. ప్రసన్నాంజనేయ రెడ్డి మరియు అకౌంటెంట్ కె. సుబ్బులు సిబ్బంది పాల్గొన్నారు.



## ఏపిఆర్ఏ మహాసభలను విజయవంతం చేయండి

బాపట్ల, మేజర్‌న్యూస్: ఇంకొల్లులో జరగనున్న ఏ.పి.ఆర్.ఏ. 24వ ద్వైవార్షిక మహాసభలను విజయవంతం చేయండి .ఫిబ్రవరి 2న రావిపూడి వెంకటాద్రి మీటింగ్ హాల్, రాడికల్ హ్యూమనిస్ట్ సెంటర్ ,ఇంకొల్లులో రాష్ట్ర హేతువాద మహాసభలు జరుగుతాయిని హేతువాది సంఘం అధ్యక్షులు కరణం రవీంద్రబాబు తెలిపారు.ఈ సందర్భంగా హేతువాద మానవవాద అధ్యయన తరగతులు జరుగుతాయని భారత హేతువాద సంఘ ప్రధాన కార్యదర్శి మేడూరి సత్యనారాయణ, రాష్ట్ర హేతువాద సంఘ అధ్యక్షులు కరణం రవీంద్రబాబు ఒక ప్రకటనలో తెలిపారు. మనుషుల్లో గూడు కట్టుకుని ఉన్న మూఢ విశ్వాసాలను తొలగించి, స్వతంత్రంగా ,సహేతుకంగా ఆలోచింప చేసే లక్ష్యంలో భాగంగా ఈ సభలు జరుగుతున్నాయన్నారు.ఈ సందర్భంగా అదే రోజు రాడికల్ హ్యూమనిస్ట్ సెంటర్ 35 వ వార్షికోత్సవ బహిరంగ సభ జరుగుతుందన్నారు.ప్రతిభగల విద్యార్థులకు బహుమతులు అందిస్తున్నామన్నారు.వివరాలకు కరణం రవీంద్ర బాబు సెల్: 9866204024 ను సంప్రదించాలని కోరారు.

## 31 వరకు పశు ఆరోగ్య శిబిరాలు



బాపట్ల, మేజర్‌న్యూస్: పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 19వ తేది నుండి 31 వ తేది వరకు నిర్వహింపబడుతున్న పశు ఆరోగ్య శిబిరాలు నిర్వహిస్తున్నట్లు జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి డాక్టర్ బి శ్రీనివాసరావు తెలిపారు.తూర్పు పిన్ని బోయిన వారిపాలెం గ్రామంలో గురువారం నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో వీ. రమేష్,ణూ గ్రామ ఉపాధ్యక్షులు వెంకట నారాయణ, మాజీ సర్పంచ్,డా. దీ.వేణుగోపాల్ , బాపట్ల జిల్లా పశు సంవర్ధక శాఖా అధికారి డా. వి శ్రీనివాసరావు, ఎడి ఎవిహెచ్ బాపట్ల , అలాగే పశు వైద్యాధికారి డా. సాహిత్య, పశు వైద్యశాల జమ్ములపాలెం వారు పాల్గొన్నారు. డా. శ్రీనివాసరావు మాట్లాడుతూ పశుసంవర్ధకశాఖ తరువున ఉన్న వివిధ స్కీములు , కార్యక్రమాలు గురించి రైతు సోదరులకు తెలియజేశారు ఇందులో భాగంగా పశుకిసాన్ క్రెడిట్ కార్డు.. పశు భీమా పథకం. లింగ నిర్ధారణ వీర్యం ఆడదూడలు మాత్రమే పుట్టే సెమెన్ గురించి వివరించారు. డా. వేణుగోపాల్ మాట్లాడుతూ ఉచిత నట్టల నివారణ కార్యక్రమం గురించి పశుగ్రాసాలు పెంపు వాటి ఉపయోగాలు తెలిపారు. రైతులకు ఈ పశు భీమా పథకం చాలా ఉపయోగకరం అని ఈ పథకాన్ని రైతు సోదరులందరూ ఉపయోగించు కోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కుమారి కెబిపాలం ,గ్రామీణ పశు వైద్యశాల.. ఎల్.ఎ ఎఫ్జ్. బెనర్జీ , సంధ్యారాణి , కృష్ణకాంత్, గోపాల మిత్ర ఈశ్వర్ పాల్గొన్నారు.

## మునగ ద్వారా వ్యాపారవేత్తగా ఎదగవచ్చు: డాక్టర్ శ్రీలత



బాపట్ల, మేజర్‌న్యూస్: మునగ కాయల నుండి విలువ ఆధారిత ఉత్పత్తులను తయారు చేసి, వ్యాపారం చేస్తే అది వారికి ఎంతో లాభసాటి సంపదనిస్తుందని బాపట్ల వ్యవసాయ కళాశాల ఉద్యాన శాఖ విభాగాధిపతి డా.వి.శ్రీలత అన్నారు. గురువారం ఐ. సి. ఏ. ఆర్ - ఎస్. సి. సబ్ ప్లాన్ నిధులతో మునగ పంట ద్వారా వ్యాపార అవకాశాలు అనే ప్రాజెక్టులో భాగంగా కావూరివారిపాలెంలో నిర్వహించబడిన శిక్షణ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆమె మాట్లాడుతూ రైతులు వ్యవసాయంతో పాటు వ్యాపార ధోరణిని అలవర్చుకోవాలని, మునగ ఉత్పత్తులను తయారు చేయడంలో ఉన్న అవకాశాలను అందిపుచ్చుకొని సాగితే వారు ఆర్థికంగా నిలదొక్కుకునే అవకాశాలు నేడు పుష్కలంగా ఉన్నాయన్నారు. రైతులకు మునగకాయలు, విత్తనాల నుండి తయారు చేసే ఉత్పత్తులు, వాటి ఉపయోగాల గురించి, వాటిని వాటిని ఎగుమతి చేయడం ద్వారా లభించే లాభాలను గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో భాగంగా పి.కె.ఎం.-1 మొక్కలను మరియు విలువ ఆధారిత ఉత్పత్తులను రైతులకు పంపిణీ చేశారు. డా. ఏ.లలిత, డా. ఎన్.కిరణ్ కుమార్, గ్రామ రైతులు, విద్యార్థిని విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.




## సెల్‌ఫోన్ మాట్లాడుతూ వాహనాలను నడపరాదు: ఎంవిఐ అధికారిణి

బాపట్ల, మేజర్‌న్యూస్ : బాపట్ల ప్రతి ఒక్కరు రోడ్డు రూల్స్ పాటిస్తే నే ప్రమాదాల నివారణ సాధ్యమౌతుందని మోటారు వాహనముల తనిఖీ అధికారిణి ఎన్.ప్రసన్న కుమారి అన్నారు. జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాలలో భాగంగా జిల్లా రవాణా శాఖ అధికారి టి.కె.పరంధామ రెడ్డి ఆదేశాల మేరకు గురువారం బాపట్ల ఇంజనీరింగ్ కళాశాలలో విద్యార్థులకు రహదారి భద్రత పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ప్రసన్న కుమారి మాట్లాడుతూ విద్యార్థులు రోడ్డు ప్రమాదాల పట్ల అవగాహన కలిగి ఉండాలని, ప్రతి ఒక్కరు రోడ్డు రూల్స్ పాటించినప్పుడే ప్రమాదాల నివారణ పూర్తిగా సాధ్యమవుతుందని అన్నారు. యువత ఎక్కువగా ప్రమాదాలకు గురవుతున్నారని, రోడ్డు రూల్స్ పాటించక పోవడమే దీనికి కారణమని తెలిపారు. ఈ కార్యక్రమంలో సైకాలజిస్ట్ శ్రీమన్నారాయణ మాట్లాడుతూ మోటార్ సైకిల్ నడిపే ప్రతి ఒక్కరు విధిగా హెల్మెట్ ధరించాలని అన్నారు. ఈ సమావేశంలో మెడికల్ ఆఫీసర్ ఎ.నరేంద్ర కుమార్ ఫస్ట్ ఎయిడ్ పై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ బి. కిషోర్ బాబు, బాపట్ల ఇంజనీరింగ్ కాలేజ్ ఎన్.ఎస్.ఎస్. ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ డి. నిరంజన్ బాబు, ఇంజనీరింగ్ కళాశాల సిబ్బంది, అధిక సంఖ్యలో విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఆశావర్కర్స్‌ను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి: సిఐటియు



బాపట్ల, మేజర్‌న్యూస్: ఫిబ్రవరి 12 దేశవ్యాప్త సమ్మెలో భాగంగా జిల్లాలో ఆశావర్కర్స్ అందరూ పాల్గొంటారని ఆశావర్కర్స్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలోడిఎంహెచ్ఓ విజయమ్మ కు సమ్మె నోటీస్ అందజేశారు. ఈ సందర్భంగా ఆశావర్కర్స్ యూనియన్ బాపట్ల జిల్లా కార్యదర్శి ఎం.వెంకటేశ్వరమ్మ మాట్లాడుతూ కార్మికులను యాజమాన్యం కట్టు బానిసలుగా మార్చే 4 లేబర్ కోడ్స్ రద్దు చేయాలని,గత 20 సంవత్సరాలుగా పేదప్రజలకు ఆశావర్కర్లు ఆరోగ్యసేవలు అందిస్తున్నారు.ప్రభుత్వం వీరిసేవలను గుర్తించి కనీసవేతనం 26,000 అమలు చేయాలి,అన్ని రకాల సెలవులు ఇవ్వాలి,దహన సంస్కారాల ఖర్చులు ఇవ్వాలి,కొత్త నియామకాలు ప్రభుత్వమే చేపట్టాలి,సంక్షేమ పథకాలు అమలుచెయ్యాలి,ఆరోగ్య రంగానికి జిడిపిలో 6% నిధులు కేటాయించాలి, ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీ కరణ, అమ్మకాన్ని ఆపాలి,ప్రజా సంపదను కాపాడాలి,10 లక్షల ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలి,ఎఎన్ఎం, జిఎన్ఎన్ఎం శిక్షణ పొందిన ఆశాలకు పర్మినెంట్ పోస్టుల భర్తీ సందర్భంగా ప్రాధాన్యత కల్పించాలి అనే డిమాండ్స్ తో జరుగుతున్న ఫిబ్రవరి 12వ తారీకు సమ్మెను ఆశా వర్కర్లం దరూ జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు, ఈ కార్యక్రమంలో సిఐటియు బాపట్ల పట్టణ కార్యదర్శి కే.శరత్ బాబు,ఆశా వర్కర్స్ యూనియన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఒకరోజు ముందుగానే పెన్షన్ పంపిణీ



కారంచేడు, మేజర్‌న్యూస్: కారంచేడు మండల వ్యాప్తంగా ఈనెల 31వ తేదీన ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో నేతాజీ గురువారం తెలిపారు. సచివాలయ సిబ్బంది పెన్షన్ లబ్ధిదారులకు ఒకరోజు ముందుగానే పెన్షన్ పంపిణీ చేస్తున్నట్లు తెలియచేయాలని మండల వ్యాప్తంగా లబ్ధిదారుల అందరికీ ఇంటింటికి వెళ్లి 31వ తేదీన పెన్షన్ పంపిణీ చేయాలని సూచించారు. మండలంలోని ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల లబ్ధిదారులు ఈ విషయాన్ని గమనించాలని కోరారు. మొదటి రోజే పూర్తిస్థాయిలో పెన్షన్ పంపిణీ చేసేలా ప్రణాళికలు రూపొందించినట్లు తెలిపారు.



## పశు ఆరోగ్య శిబిరాలను సద్వినియోగం చేసుకోండి

కారంచేడు మేజర్‌న్యూస్: పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో కారంచేడు మండలం కొడవలివారిపాలెం, రంగప్పనాయుడువారిపాలెం గ్రామాలలో మండల పశువైద్యాధికారి డాక్టర్ భాగ్యరాజ్ ఆధ్వర్యంలో పశు ఆరోగ్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా గర్భాశయ పరీక్షలు, పేడ పరీక్షలు, రక్త పరీక్షలు నిర్వహించి అనంతరం దూడలకు, మేకలకు, గొర్రెలకు నట్ల నివారణ మందులను వేశారు. పాడి రైతులకు లివర్ టానిక్స్ ఖనిజ లవణ మిశ్రమ దానాలు పంపిణీ చేశారు. డాక్టర్ భాగ్యరాజ్ మాట్లాడుతూ పశువులకు వచ్చే వ్యాధులు పట్ల అప్రమత్తంగా ఉండాలని సకాలంలో వైద్యం అందించడం ద్వారా నష్టాలను నివారించవచ్చని అన్నారు. వాటి రైతులకు పశు పోషణపై అవగాహన కల్పించారు.టిడిపి మండల నాయకులు కోస రాజు సురేంద్రబాబు పశుసంవర్ధక శాఖ సిబ్బంది స్థానిక రైతులు పాల్గొన్నారు.



## ఏజి కళాశాల దత్తత గ్రామంలో రైతులకు శిక్షణ

బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల వ్యవసాయ కళాశాల దత్తత గ్రామం కావూరి వారి పాలెం లో వివిధ రకాల పుట్టగొడుగులు, వాటి ద్వారా ఆదాయం పై ఎస్సీ రైతులకు గురువారం శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. కావూరి వారి పాలంలో ు.జ వర్గానికి చెందిన 50 మంది రైతులు, రైతు మహిళలకు వివిధ రకాల పుట్టగొడుగులు, వాటి ద్వారా ఆదాయం పొందే విధానాలను ణతీ. నన్నపనేని కిరణ్ కుమార్ (అసిస్టెంట్ ప్రొఫెసర్, పంట తెగుళ్ళ విభాగం) వివరించారు. అలాగే, పుట్టగొడుగుల పెంపకం పై ఆసక్తి చూపిన కొంతమంది రైతులకు ఉచితంగా పుట్టగొడుగుల స్పాన్ (ంజూఖషఅ)పుట్టగొడుగుల సంచులను అందించారు. ఈ కార్యక్రమంలో 50 మంది ఎస్సీ వర్గానికి చెందిన రైతులు, రైతు మహిళలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో డా. ఏ. లలిత, అసోసియేట్ ప్రొఫెసర్, విస్తరణ విభాగం, పుట్టగొడుగుల పెంపకం ఈ.ఎల్. పి. ( జుూ్రా) యూనిట్ విద్యార్థినీ, విద్యార్థులు కూడా పాల్గొన్నారు.

## ద్విచక్రవాహనదారులు ప్రయాణంలో హెల్మెట్ తప్పనిసరి: ఎస్సై వెంకట శ్రీరాజ్యలక్ష్మి



రేపల్లె మేజర్ న్యూస్: ద్విచక్ర వాహనదారులు ప్రయాణంలో హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని పట్టణ మహిళా ఎస్సై దాసరి వెంకట శ్రీ రాజ్యలక్ష్మి అన్నారు. గురువారం ద్విచక్ర వాహనదాలను ఉద్దేశించి ఆమె మాట్లాడుతూ ద్విచక్ర వాహనం నడిపే ప్రతి ఒక్కరూ వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించి ప్రయాణించాలని, హెల్మెట్ తలకు భారం కాదని, హెల్మెట్ వినియోగంతో ప్రమాదాల నుంచి రక్షణ ఇస్తుందన్నారు.చాలా మంది ద్విచక్ర వాహన చోదకులు హెల్మెట్ ధరించని కారణంగానే రోడ్డు ప్రమాదాల్లో మృత్యువాత పడుతున్నారని తెలిపారు. తలకు తీవ్రగాయాలు పాలై గోల్డెన్ అవర్స్‌లో చికిత్స అందక ప్రాణాలు కోల్పోతున్నారని అన్నారు. ప్రతి ద్విచక్ర వాహన చోదకుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, లేదంటే ఎంవీ నిబంధనల ప్రకారం అపరాధ రుసుం విధిస్తామని, త్రిబుల్ రైడింగ్ ఉపేక్షించమని ఎస్ ఐ హెచ్చరించారు.

సూర్య www.suryaa.com
PRAKASAM ప్రకాశం | MARKAPURAM మార్కాపురం | BAPATLA బాపట్ల

# సమాజహితమే జర్నలిజం: మన్నం త్రిమూర్తులు



అద్దంకి, మేజర్‌న్యూస్: జాతీయ వార్త పత్రికల దినోత్సవం సందర్భంగా అద్దంకి పట్టణంలోని ప్రకాశం ప్రభుత్వ జూనియర్ కాలేజీ నందు విద్యార్థినీ విద్యార్థులకు అద్దంకి పట్టణ అభివృద్ధి కమిటీ,జన విజ్ఞాన వేదిక అద్దంకి ఆధ్వర్యంలో నేటి సమాజం లో జర్నలిజం పాత్ర అనే అంశంపై డిబేట్ కార్యక్రమం జరిగినది. ఈ కార్యక్రమంనకు కాలేజీ ప్రిన్సిపాల్ కోటేశ్వరమ్మ అధ్యక్షత వహించడమైనది. అద్దంకి పట్టణ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు మన్నం త్రిమూర్తులు మాట్లాడుతూ మనకు ఇష్టమైన రంగాన్ని ఎంచుకొని ఏ స్థాయికి అయినా వెళ్లవచ్చునని అందుకు కృషి పట్టుదల ధైర్యం ఉంటే చాలని ప్రజలకు ప్రభుత్వాలుకు అనుసంధానకర్తగా అవకతవకలు లేని సమాజం కోసం ప్రజాపక్షపాతిగా జర్నలిజం ప్రముఖ పాత్ర వహిస్తున్నదని, ఎంచుకున్న రంగం పట్ల సరైన అవగాహనతో దేన్నైనా సాధించవచ్చునని త్రిమూర్తులు అన్నారు. హోమియో వైద్యులు డాక్టర్ కే రఘు చందు మాట్లాడుతూ....విద్యార్థిని విద్యార్థులు నిత్యం న్యూస్ పేపర్ చదవడం అలవాటు చేసుకోవాలని... నిష్పక్షపాతంతో సమాజంలోని వాస్తవాలను పాలకులకు తెలియజేసే జర్నలిస్టులు ఈ సమాజానికి అత్యవసరమని అంటూ ఈజీగా ఏది మన చెంతకు రాదు అని రాజుకుంటేనే మనం రాణిస్తామని రఘుచందు అన్నారు. విద్యార్థిని విద్యార్థులకు హోమియో హెల్త్ టిప్స్ చెప్పారు. పీపుల్ లైబ్రరీ అద్దంకి నిర్వాహకులు మన్నం త్రిమూర్తులు సమకూర్చిన బహుమతులను డిబేట్ విజేత లైన డి.హబీలా, వాణి, టి అఖిల, కే కీర్తన లకు కాలేజీ ప్రిన్సిపాల్ యు. కోటేశ్వరమ్మ బహుమతులను అందించారు. కార్యక్రమంలో లెక్చరర్స్ కే రాజేశ్వరి, డాక్టర్ జి ఆనంద్, కే బుచ్చిబాబు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



## పాడి రైతులకు అవగాహన సదస్సు

బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల మండలం మద్దిబోయిన వారి పాలెం గ్రామంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, పశుసంవర్ధక శాఖ వారి ఆధ్వర్యంలో గురువారం పశువారక శిబిరాలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం నందు వివిధ పథకాలు పశు బీమా లింగ నిర్ధారణ వీర్యం గొర్రెలకు మేకలకు మెట్టల నివారణ మందులు పశువులకు నట్టల నివారణ మందులు హరిత గోపాల మినీ గోశాలం వండి కార్యక్రమాల పథకాల గురించి పాడి రైతులకు వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పశువైద్య శిబిరం నిర్వహించి పరీక్షలు నిర్వహించి గేదలకు వైద్యం 66 గొర్రెలు, మేకలకు మెట్ల నివారణ మందులు, రైతులకు అందజేశారు ఈ కార్యక్రమంలో జిల్లా పశు వైద్య అధికారి డాక్టర్ బి వేణుగోపాల్, అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ వి శ్రీనివాసరావు డాక్టర్ ఎం కిరణ్ మండల పశువైద్యాధికారి కంకరపాలెం హేమావతి వెటర్నరీ లైట్ స్టాక్ ఆఫీసర్ నాగరాజు వెటర్నరీ అసిస్టెంట్ లు హెచ్ భాను భవాని నీలిమ మౌనిక భాగ్యలక్ష్మి గోపాలమిత్ర వీరయ్య పాల్గొన్నారు.



## పదో తరగతి విద్యార్థులకు మెటీరియల్ అందజేత

చిన్నగంజాం, మేజర్‌న్యూస్: చిన్నగంజాం మండలం రాజుబంగారు పాలెం లో ఉన్నత పాఠశాలలో గురువారం బ్రహ్మకుమారీస్ ఈశ్వరీయ సేవా సంస్థ ఆధ్వర్యంలో 10వ తరగతి విద్యార్థులకు ఆల్ ఇన్ వన్ గైడ్లు సంస్థ సభ్యుడు, కుక్కల కృష్ణారెడ్డి చేతుల మీదగాఅందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో ఉత్తమ పౌరులుగా ఎదగా లని ఆయన అన్నారు. కోకిభాస్కర్ రెడ్డి, మార్కాపురం రామా రావు, ఉపాధ్యాయుడు రంగని శ్రీనివాసరెడ్డి, ఉపాధ్యాయులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## పత్రికలు విజ్ఞాన భాండాగాలు: గోవింద్‌స్వామి



చిన్నగంజాం, మేజర్ న్యూస్: పత్రికలు విజ్ఞాన భాండాగారాలని, పత్రికలు కేవలం కాగితాలు కాదని అవి సమాచారాన్ని అందించే సాధనాలని భారత్ నిర్మాణ వాలంటర్ గోవింద్ స్వామి అన్నారు. జాతీయ పత్రికా దినోత్సవం సందర్భంగా ఆయన గురువారం చిన్నగంజాం లోని వృద్ధుల ఆశ్రయము నందు ఆయన మాట్లాడారు. గత 15 సంవత్సరాలుగా మండలంలో వార్తాపత్రికల వినియోగం గురించి ప్రజలకు అవగాహన కల్పిస్తున్న పైడిపోగు వినోద్ ను ఈ సందర్భంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో సేవా సంఘ వృద్ధుల సిబ్బంది పాల్గొన్నారు.

## పశువుల వ్యాధుల నివారణపై అవగాహన ఉండాలి



చిన్నగంజాం, మేజర్ న్యూస్: పశువుల వ్యాధులు వాటి నివారణ గురించి రైతులకు అవగాహన కలిగి ఉండాలని పశు వైద్యులు డాక్టర్ కిరణ్ అన్నారు. గురువారం కడవకుదురులో గ్రామపంచాయతీ నందు రిలయన్స్ ఫౌండేషన్ మరియు పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఉచిత పశు వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పశు వ్యాధి నిర్ధారణ పరీక్షలు, పశువులు ఎద అవడానికి ఇంజక్షన్లు, వ్యాధి నిరోధక టీకాలు వేయడం జరిగింది. గర్భకోశ వ్యాధులకు చికిత్సల గురించి ఈ సందర్భంగా అవగాహన కలిగించారు. అనంతరం రైతులకు కాల్షియం డబ్బాలు, విటమిన్ గోల్డ్ ప్యాకెట్లు, గర్భకోశ ఇన్ఫెక్షన్ తగ్గించే టాబ్లెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సహాయకులు చైతన్య, రిలయన్స్ ఫౌండేషన్ ప్రతినిధి ప్రేమ్ కుమార్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## హెల్మెటే మీకు రక్షణ కవచం: ఎస్సై నాగరాజు



కొమరోలు, మేజర్‌న్యూస్: వాహన చోదకులు హెల్మెట్ ధరిస్తే ఆ హెల్మెట్ మీకు రక్షణ కవచంలా మారుతుందని కొమరోలు ఎస్సై నాగరాజు వాహనదారులతో గురువారం ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో తెలియచేశారు. గురువారం మండలంలోని అమరావతి, కడప రాష్ట్రీయ రహదారిపై వాహన దారులకు ఎస్ఐ నాగరాజు రోడ్డు ప్రమాదాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. హెల్మెట్ లేకపోతే రోడ్డు ప్రమాదం జరిగినప్పుడు అత్యధికంగా ప్రాణాలు కోల్పోయే అవకాశం ఉందని, అంతే కాకుండా అంగవైకల్యం కూడా పొందుతారని వాహనదా రులకు తెలిపారు. ద్విచక్ర వాహనం నడుపుతు న్న వ్యక్తితోపాటు వెనక కూర్చున్న వ్యక్తి కూడా తప్పనిసరిగా హెల్మెట్ ధరించి వాహనంపై ప్రయాణించాలని దానివల్ల సురక్షితంగా తమ గమ్యస్థానాలకు చేరవచ్చని ఎస్సై తెలిపారు. హెల్మెట్ ధరించ కుండా నిబంధనలు పాటించ కుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే జరిమానాలు విధిస్తామని వాహనదారులను నాగరాజు హెచ్చరించారు.



## వివాహా పుష్పాలంకరణ వేడుకలలో రాము కొలసాని

నిజాంపట్నం, మేజర్‌న్యూస్: మండలంలోని కూచినపూడి పంచాయతీ దున్న వారిపాలెం లో గురువారం నిర్వహించిన కోనా బల్లయ్య కుమారుడు కోనా రంజిత్ వివాహ వేడుకలలో రేపల్లె నియోజకవర్గం తెలుగు యువత అధ్యక్షులు కొలసాని రాము పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. అలాగే కూచినపూడి గ్రామంలో జరిగిన బొర్రా హరిబాబు కుమార్తె బొర్రా విజయ అక్షయ పుష్పాలంకరణ వేడుకలలో పాల్గొని విజయ అక్షయకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు నల్లపాటి ఎల్లయ్య, గాదే కుటుంబరావు, ఉప్పాల నాంచారయ్య, పులగం దుర్గా ప్రసాద్, పులగం నాని, బొర్రా శ్రీరామ్మూర్తి, గ్రామస్తులు పాల్గొన్నారు.

## పదో తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్

గిద్దలూరు, మేజర్‌న్యూస్: గిద్దలూరు నియోజక వర్గ పరిధిలోని రాచర్ల, కొమరోలు, అర్ధవీడు, బి.పేట, కంభం మండలాలలోని ప్రభుత్వ, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల నందు చదువుతున్న 10వ తరగతి విద్యార్థినీ, విద్యార్థులకు ఎస్‌టియు బుల్లెట్ ఎస్ఎస్సి స్టడీ మెటీరియల్‌ను మార్కాపురం జిల్లా ఎస్‌టియు ఏపీ జిల్లా అధ్యక్షులు టి.కె.యస్. ప్రసాద్ సహకారంతో యు.పి.నరసింహా రెడ్డి చారిట బుల్ ట్రస్టు వారి ఆర్థిక సహాయంతో ఉచితంగా అందించడం జరిగినది. అందులో భాగంగా ఈరోజు రాచర్ల మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రాచర్ల నందు ముఖ్య అతిథిగా మండల అభివృద్ధి అధికారి వెంకట రామి రెడ్డి, మండల విద్యాశాఖాధికారి-2 వి.గిరిధర్ శర్మ, ప్రధానోపాధ్యాయులు పసుపులేటి వెంకటేశ్వర్లు హాజరై విద్యార్థినీ, విద్యార్థులకు పంపిణీ చేయడం జరిగినది. అదే క్రమంలో అనుమల వీడు ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రఫి అధ్యక్షతన పదవ తరగతి చదువుతున్న విద్యార్థినీ, విద్యార్థులకు ఉచిత ఎస్‌టియు ఎస్ఎస్సి బుల్లెట్ స్టడీ మెటీరి యల్‌ను, రాచర్ల మండల విద్యాశాఖాధికారి-2 వి.గిరిధర్ శర్మని ముఖ్య అతిథిగా ఆహ్వానించి ఆయన చేతుల మీదుగా అందించడం జరి గింది. ఈ కార్యక్ర మాలలో రాష్ట్రోపాధ్యాయ సం ఘం రాచర్ల మండల అధ్యక్ష, ప్రధాన కార్యద ర్శులు గోళ్ల శ్రీనివాసులు , ఎన్ ఆర్ చంద్రమో హన్ పాల్గొన్నారు. ఎస్ టియు ఎస్ఎస్సి స్టడీ మెటీరియల్ ఉచితంగా అందించిన యు.పి. నరసింహారెడ్డి చారిటబుల్ ట్రస్టు వారికి, సహ కరించిన మార్కాపురం జిల్లా ఎస్‌టియు అధ్య క్షులు టి.కె.యస్ ప్రసాద్‌కి, రాచర్ల మండలం ఎస్‌టియు అధ్యక్ష, ప్రధాన, ఆర్థిక కార్యదర్శులు గోళ్ల శ్రీనివాసులుకి, ఎన్ఆర్ చంద్రమోహన్‌కి, బెల్లం వేణుగోపాల్‌కి, కార్యవర్గ సభ్యులకు, ఎంఎల్ఓ వెంకటేశ్వర్లుకి పాఠశాల తరుపున ప్రత్యేకంగా కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలియచేశారు.

## తిరుమల లడ్డు ప్రసాదం కల్తీ నెయ్యి విషయమై దేవాలయ శుద్ధి



భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి లడ్డు ప్రసాదం కల్తీ నెయ్యి విషయమై దర్యాప్తు సంస్థలు నిజాలు తేట తెల్లం చేసిన సందర్భంగా అపచారానికి దేవాలయ శుద్ధి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థానం కమిటీ అధ్యక్షులు సాయి బాబా తెలిపారు. గురువారం స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడుతూ శుక్రవారం మధ్యాహ్నం గం.3-00 లకు"హిందూ ధర్మ పరిరక్షణ సమితి "ఆధ్వర్యంలో దేవాలయ శుద్ధి కార్యక్రమం జరుగుతుందన్నారు. శ్రీ వెంకటేశ్వర స్వామికి జరిగిన అపచారమును మన్నించమంటూ గోవింద నామాలతో శాంతి ప్రదర్శన చేస్తూ,శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థానము నందు గల శ్రీ వెంకటేశ్వర స్వామి వారికి పూజా కార్యక్రమములు నిర్వహించి,తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి లడ్డూ ప్రసాదంలో జరిగిన అపచారాన్ని మన్నించమంటూ స్వామివారిని ప్రార్థిస్తూ జరిగే శాంతి ర్యాలీలో భక్త మహాశయులందరూ మరియు ఆధ్యాత్మిక చింతనాపరులు అందరూ పాల్గొనవలెనని ఆయన కోరారు.శుక్రవారం మధ్యాహ్నం గం. 3-00 లకు భట్టిప్రోలు అమ్మవారి చెట్టు వద్ద అందరూ కలిసి అక్కడ నుండి శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థానం వద్ద వరకు గోవింద నామాలతో శాంతి ప్రదర్శన జరుగును.అనంతరం దేవాలయం నందు గల శ్రీ వెంకటేశ్వర స్వామి వారికి పూజాది కార్యక్రమాలు నిర్వహించి జరిగిన అపచారం గురించి, జరిగిన అవినీతి గురించి,భక్తుల మనోభావాలను దెబ్బతీస్తూ కోట్లాది రూపాయల అవినీతికి పాల్పడిన విషయాలను భక్త మహాశయులకు తెలియజేయుట జరుగుతుందని సాయిబాబా పేర్కొన్నారు.

## అభివృద్ధికి అధికారులు ప్రజాప్రతినిధులు సహకరించాలి




నిజాంపట్నం, మేజర్ న్యూస్: గ్రామాలు అభివృద్ధి చెందాలంటే అధికారులు, ప్రజా ప్రతినిధులు సమన్వయంతో కలిసి కృషి చేయాలని ఎంపీపీ మోపిదేవి విజయనిర్మల సూచించారు. ఈ సందర్భంగా గురువారం నిజాంపట్నం మండల పరిషత్ కార్యాలయం లో మండల సర్వసభ్య సాధారణ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఎంపీపీ ఎం. విజయనిర్మల అధ్యక్షతన ఎంపీడీవో నర్రా నాగలక్ష్మి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయా శాఖ అధికారులు సంబంధించిన అభివృద్ధి కార్యక్రమాలు, ప్రభుత్వ పథకాల అమలు సమావేశంలో వివరించారు. అయితే గ్రామ సర్పంచులకు పదవీకాలం ముగిసే నాటికి ఈ సమావేశం చివరి సమావేశంగా భావి ఈ కార్యక్రమంలో సర్పంచులు అధికారులను పలు ప్రశ్నలతో కూడిన ప్రశ్నల వర్షం కురిపించారు. మొత్తానికి సమావేశం ప్రశాంతంగానే ముగిసింది. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ మోపిదేవి హరినాథ్ బాబు, వైస్ ఎంపీపీ ఉన్నవ వెంకటేశ్వర్లు (సంటి), తోటకూర సుబ్బారావు, డిప్యూటీ ఎంపీడీవో ఎన్. కుమార్ స్వామి, ఎంపీటీసీ సభ్యులు నాజర్ ఖాన్, ఆయా శాఖ అధికారులు, సర్పంచులు, ఎంపీటీసీలు, కార్యదర్శులు పాల్గొన్నారు.

# ఎస్సీ హాస్టల్‌కు సొంత భవనం నిర్మించండి



ఇంకొల్లు, మేజర్‌న్యూస్: ఇంకొల్లు ఎస్సీ బాలుర హాస్టల్ సొంత భవనం నిర్మించాలని విద్యార్థులు కోరారు. పర్చూరు మార్కెట్ యార్డ్ చైర్మన్ గుంజి వెంకటరావు ఇంకొల్లు ఎస్సీ హాస్టల్‌ను పరిశీలించారు. విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కూటమి ప్రభుత్వంలో విద్యార్థులకు అందుతున్న మెను, మౌలిక సదుపాయాలు, కాస్మోటిక్స్‌తో పాటు పలు వసతులు అందుతున్నాయా లేదా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు సొంత భవనం లేదని, అద్దె భవనాల్లో ఎస్సీ హాస్టల్, బీసీ హాస్టల్ నడుస్తున్నాయని సిబ్బంది వెంకట్రావు దృష్టికి తీసుకువెళ్ళారు. నూతన భవనాలు కట్టించాలని కోరారు. హైస్కూల్ కు సమీపంలో హాస్టల్ ఉంటే విద్యార్థుల సంఖ్య కూడా పెరిగే అవకాశం ఉంటుందని వివరించారు. సాంఘిక సంక్షేమ శాఖ జిల్లా మంత్రివర్యులు డోలాబాల వీరాంజనేయ స్వామి దృష్టికి తీసుకువెళ్లి సమస్యలు పరిష్కరించే విధంగా కృషి చేస్తానని వెంకట్రావు హామీ ఇచ్చారు.



## డివిజన్ స్థాయి సమీక్ష సమావేశం

అద్దంకి, మేజర్‌న్యూస్: అద్దంకి మండల పరిషత్ కార్యాలయము నందు అద్దంకి డివిజన్ పరిధిలోని పది మండలాల డిప్యూటీ ఎంపీడీవోలకు, మండల జీఎస్డబ్ల్యూఎస్ అధికారులకు అద్దంకి డి ఎల్ డి ఓ సువార్త అధ్యక్షత సమీక్ష సమావేశము జరిగినది. కార్యక్రమంలో ముఖ్యంగా ఇంటి పన్ను వసూళ్లు తక్కువగా చేసిన మండలాల వారికి తగు సూచనలు జారీ చేయడమైనది. శానిటేషన్ ఐవిఆర్ఎస్ కాల్స్ పై జాగ్రత్త వహించవలసిందిగా సూచించి ఉన్నారు. ఇతర ప్రభుత్వ సర్వేలైనా యు ఎస్ ఎఫ్, అక్షరాంధ్ర మొదలగు వాటిపై తగు శ్రద్ధ వహించవలసిందిగా తెలిపియున్నారు. ఈ సమీక్ష నందు అద్దంకి ఎంపీడీవో బి. వరూధిని పాల్గొన్నారు.



## ఫేక్ పార్సిల్స్, కాల్స్ పట్ల అప్రమత్తంగా ఉండాలి: ఎస్సై నాగరాజు

కొమరోలు, మేజర్‌న్యూస్: సైబర్ నేరగాళ్లు చేసే ఫేక్ ఫోన్ కాల్స్‌తో పాటు ఫేక్ పార్సిల్స్‌తో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కొమరోలు ఎస్సై జె.నాగరాజు గురువారం గోపానిపల్లెలో నిర్వహించిన కార్యక్రమంలో తెలియజేశారు. అపరిచిత వ్యక్తులు ఫోన్ చేసి బ్యాంక్ అధికారులమని, మీ బ్యాంకుకు సంబంధించిన వివరాలు లేదా ఓటీపీ వివరాలు అడుగుతారని, అలా వచ్చిన కాల్స్ పట్ల అప్రమత్తంగా ఉండాలని పోలీసు సిబ్బంది ప్రజలకు అవగాహన కల్పించారు. బ్యాంక్ అధికారులు ఎవరు ఫోన్ ద్వారా సంప్రదించి మీ వివరాలు అడగరని తెలిపారు. ఇక మహిళలు వేధింపులకు గురవుతున్నట్లయితే వెంటనే పోలీసులను ఆశ్రయించి ఫిర్యాదు చేయవచ్చని అన్నారు.

## జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలోనే ల్యాండ్ చోరీ

భట్టిప్రోలు మేజర్‌న్యూస్: పేద రైతుల భూములను చోరీ జరిగింది గత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలోనే నని జనతా రాష్ట్ర అధ్యక్షులు తాతా సాయి బాబు అన్నారు. గురువారం భట్టిప్రోలు విలేకరులతో ఆయన మాట్లాడుతూ జగన్ మోహన్ రెడ్డి అవనిగడ్డ అనంతపురం బహిరంగ సభలలో సర్విస్ ఈ నామ్ భూమికి రిజిస్టర్ ఆర్డర్ ఇస్తున్నామని మా ట తప్పడం విచారకరమన్నారు. పేద రైతులను మోసం చేశారని అదేవిధంగా పాస్ పుస్తకాలపై చక్రవర్తి లాగా,రాజు లాగా జగన్మోహన్ రెడ్డి బొమ్మ వేసుకోవడం ప్రజాస్వామ్య హక్కులకు విరుద్ధమన్నారు.

## వెలిగొండ ప్రాజెక్టు పనుల్లో వేగం పెంచాలి: కలెక్టర్

ఒంగోలు, మేజర్‌న్యూస్: జల జీవన్ మిషన్ పథకంలో భాగంగా ఉమ్మడి జిల్లాలో వెలిగొండ ప్రాజెక్టు ద్వారా నీటి సరఫరా చేసేందుకు పైప్ లైన్ల నిర్మాణ పనుల్లో వేగం పెంచాలని జిల్లా కలెక్టర్ శ్రీ.పి.రాజబాబు చెప్పారు. గురువారం ప్రకాశం భవనంలో ఆయన అధ్యక్షతన జిల్లా వాటర్ – శానిటేషన్ మిషన్ కమిటీ సమావేశం జరిగింది. ఈ పనుల్లో పురోగతిని ఆర్డబ్ల్యూఎస్ ఎస్.ఈ. నాగేశ్వరరావు ఈ సందర్భంగా వివరించారు. అటవీ, రోడ్లు భవనాలు , రైల్వే, విద్యుత్తు శాఖల నుంచి రావాల్సిన అనుమతుల పెండింగ్, ఉత్తర ప్రత్యుత్తరాలపై కలెక్టర్ ఆరా తీశారు. ఈ అనుమతులు త్వరగా వచ్చేలా చర్యలు తీసుకోవడంతో పాటు సంబంధిత శాఖలు సమన్వయంతో పని చేయాలన్నారు. అవసరమైతే క్షేత్రస్థాయిలో జాయింట్ ఇన్స్పెక్షన్స్ చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ దిశగా కార్యాచరణ ప్రణాళిక రూపొందించి వారం రోజుల్లో పురోగతిని తెలియజేయాలని చెప్పారు. ఈ సమావేశంలో పంచాయతీరాజ్ ఎస్.ఈ. అశోక్, ఇరిగేషన్ ఎస్.ఈ. వరలక్ష్మి ,ఏపీ సీపీడీసీఎల్ ఎస్ ఈ వెంకటేశ్వర్లు, రోడ్లు భవనాల శాఖ ఎస్ ఈ రవి నాయక్, జడ్పీ సీఈవో చిరంజీవి, డిపిఓ వెంకటేశ్వరరావు, పబ్లిక్ హెల్త్ ఈఈ శ్రీనివాస సంజయ్, జిల్లా విద్యాధికారి రేణుక, వ్యవసాయ అధికారి శ్రీనివాసరావు, అటవీ, ఐసీడీఎస్ అధికారులు పాల్గొన్నారు.

## సమాజ సేవే సర్వేశ్వర సేవ




గిద్దలూరు, మేజర్‌న్యూస్: 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా మార్కాపురం జిల్లాలోని గ్లోబల్ హెల్ప్ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో మేరా భారత్ మహాన్ పురస్కారం అందుకున్న ఆర్ట్ ఆఫ్ లివింగ్ యోగా టీచర్ ప్రథమ స్వాతంత్ర్య సమరయోధుడు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి ఫౌండేషన్ బాధ్యులు బి.యస్.నారాయణరెడ్డి సంఘ సేవకులకి గురువారం కృష్ణవేణి టాలెంట్ పాఠశాల వారి ఆధ్వర్యంలో అభినందన సభ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విశ్రాంత ఉపవిద్యా శాఖ అధికారి ఎం.కాశి ఈశ్వరరావు హాజరై పాల్గొని మాట్లాడుతూ సమాజసేవయే సర్వేశ్వర సేవ మానవుడికి ప్రేమ సేవ రెండు రెక్కలు స్వచ్ఛందంగా నిస్వార్ధమైన సేవలు అనాధ శవాలకు అంత్యక్రియలు ఆరోగ్యంగా ఉండాలని యోగా తరగతులు నిరుపేదలకు ఆశ్రయం కల్పిస్తూ ప్రతిసోమవారం రోజు కాశి నాయన ఆశ్రమం వద్ద భోజనాలు ఏర్పాటు మిగులు భోజనాల ఏర్పాటు పర్యావరణ పరిరక్షకొరకు మొక్కలు నాటడంనాటించడంలాంటి అనేక సేవా కార్యక్రమాలు చేపడుతూ చేస్తూ పదుగురి స్ఫూర్తిగా నిలుస్తున్నారు.పాఠశాల ప్రిన్సిపల్, ఉపాధ్యాయ సిబ్బంది శాలువాతో సత్కరించి జ్ఞాపికను అందజేసి అభినందనలు తెలిపారు. కార్యక్ర మంలో మానవతా సేవా సంస్థ అధ్యక్షులు సత్య నారాయణ రెడ్డి, గ్రంథాలయ అభివృద్ధి కమిటీ కార్యదర్శి ఫరూఖ్, పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పథకంలో అవకతవకలమయం

మార్టూరు,మేజర్‌న్యూస్: మా ర్టూరులో మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా నిర్వహి ంచిన పనులలోని అవకతవకలను జిల్లా అధికారులు గుర్తించి రికవరీలు ప్రకటించారు. స్థానిక ఎంపీడీవో కార్యా లయం వద్ద గురువారం అధికారులు మండల సామాజిక తనిఖీ ప్రజావేదిక నిర్వహించారు. కొన్ని గ్రామాలలో లోపాలు గుర్తించగా మరికొన్ని గ్రామాల లో అంచనాలకు మించి కొలతలు తీసి పనులు జరిపినట్లు బాపట్ల జిల్లా డ్వా మా పిడి విజయ లక్ష్మి స్వయ ంగా తెలిపారు. వ లపర్ల గ్రామంలో చనిపో యిన వ్యక్తుల పేరిట 15 వేల రూపాయలు కూలి నగదు పంపిణీ జరిగినట్లు గుర్తించి నట్లు పిడి విజయలక్ష్మి తెలిపారు. మస్టర్ పొరపాట్లు గుర్తించామని పదివేల రూపాయలు రికవరీ విధించినట్లు ఆమె తెలిపారు. నాగరాజు పల్లి గ్రామంలో జరిగిన అవకతవకలకు 3,500 రూపాయలు, దర్శి గ్రామంలో 2000 రూపా యలు రికవరీలు విధించినట్లు ఆమె తెలిపారు. కార్యక్రమం లో ఏ.పీ.డి శివన్నారాయణ, క్వాలిటీ కంట్రోల్ అధికారి సతీష్, జిల్లా విజిలెన్స్ అధికారి చంద్రశేఖర్, ఎంపీడీవో శ్రీనివాసరావు, ఏపీఓ లక్ష్మీనారాయణ, ఎస్.ఆర్.పి. నాగరాజు ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.






## పాఠశాలకు సర్పంచ్ వసుమతి సౌండ్ సిస్టం బహుకరణ

రేపల్లె, మేజర్‌న్యూస్: ప్రతి విద్యార్థి ఇష్టంతో చదువుకుని తల్లిదండ్రులకు పాఠశాలకు గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని పేటేరు గ్రామ సర్పంచ్ కనపర్తి వసుమతి అన్నారు. గురువారం పేటేరు గ్రామంలోని శ్రీ పరిచూరి బలరామయ్య మెమోరియల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు పేటేరు గ్రామ సర్పంచ్ కనపర్తి వసుమతి శ్రీరాములు కుమారులు కనపర్తి రవి కిరణ్ 25 వేల పి సౌండ్ సిస్టమ్, జాతీయ నాయకులు మహాత్మా గాంధీ, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటాలను పాఠశాలకు బహుకరించారు. ఈ సందర్భంగా సర్పంచ్ వసుమతి మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధి ధ్యేయంగా తమ వంతు తాము కృషి చేస్తామని ప్రతి విద్యార్థి ఉన్నత చదువులు చదివి గ్రామం పేరు నిలబెట్టాలని కోరారు. ఈ సందర్భంగా సర్పంచ్ వసుమతి కుటుంబ సభ్యులను పాఠశాల స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ చైర్మన్ పాఠశాల సిబ్బంది అభినందించి కృతజ్ఞతలు తెలిపారు.



## గర్ల్స్ హైస్కూల్‌లో ప్రతిభకు ప్రోత్సాహం


వేటపాలెం, మేజర్‌న్యూస్: వేటపాలెం మండలంలోని జిల్లా పరిషత్ గర్ల్స్ హై స్కూల్‌లో విద్యార్థినుల ప్రతిభను ప్రోత్సహించే కార్యక్రమం జరిగింది. పరణం అంజన్ కుమార్ రూ.21,000 విలువైన ఆమ్లిఫైర్ స్పీకర్లు, మైక్ సెట్‌ను పాఠశాలకు విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి సంవత్సరం గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని పదో తరగతిలో టాప్3 స్థానాలు సాధించిన విద్యార్థినులకు రూ.9,999, రూ.7,999, రూ.5,999 నగదు పురస్కారాలు తన తల్లిదండ్రుల పేరుమీద జీవితకాలం అందజేస్తానని ప్రకటించారు. ఈ కార్యక్రమం విద్యార్థినుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తుందని ఉపాధ్యాయులు పేర్కొన్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు దేవరకొండ సరోజిని, ఉపాధ్యాయులు నీలిమ, పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.




## డేటా ఇంజినీరింగ్‌పై వర్క్‌షాప్ విజయవంతం

వేటపాలెం, మేజర్‌న్యూస్: స్థానిక సెయింట్ ఆన్స్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ, డేటా ఇంజినీరింగ్‌పై రెండు రోజుల వర్క్‌షాప్ విజయవంతంగా ముగిసినట్లు కళాశాల సెక్రటరి వనమా రామకృష్ణారావు, కరస్పాండెంట్ శ్రీమంతుల లక్ష్మణరావు తెలిపారు. డేటా సైన్స్ విభాగంలో రెండో సంవత్సరం బీటెక్ విద్యార్థుల కోసం ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ప్రిన్సిపాల్ కె. జగదీశ్ బాబు పేర్కొన్నారు. ఐడియాజెన్ టెక్నాలజీస్, తిరుపతి సహకారంతో నిర్వహించిన ఈ వర్క్‌షాప్‌కు ఐఐటీ మద్రాస్‌కు చెందిన కె. సిరి చందన రిసోర్స్ పర్సన్‌గా వ్యవహరించారు. డేటా ఇంజినీరింగ్‌పై అవగాహన పెంచడంతో పాటు సంబంధిత టూల్స్‌పై ప్రాయోగిక శిక్షణ అందించారని డేటా సైన్స్ విభాగాధిపతి కె. సుబ్బారావు తెలిపారు. ఈ వర్క్‌షాప్ విద్యార్థుల ఉద్యోగ అవకాశాలకు దోహదపడుతుందని పేర్కొన్నారు.

సూర్య
www.suryaa.com
PRAKASAM ప్రకాశం | MARKAPURAM మార్కాపురం | BAPATLA బాపట్ల



## మాజీ సిఎం వైయస్ జగన్మోహన్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన పఠాన్ ఆసిఫ్ ఖాన్

సూర్య ప్రతినిధి, మార్కాపురం: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి గురువారం తాడేపల్లిలోని వైకాపా కేంద్ర కార్యాలయం నందు మర్యాదపూర్వకంగా కలిసిన ఆచార్య నాగార్జున యూనివర్సిటీ విద్యార్థి విభాగం అధ్యక్షులు, మార్కాపురం జిల్లా మార్కాపురం నియోజకవర్గ ఆర్టిఐ విభాగం అధ్యక్షులు పఠాన్ ఆసిఫ్‌ఖాన్. ఈ సందర్భంగా నాగార్జున యూనివర్సిటీలో విద్యార్థులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను మాజీ ముఖ్యమంత్రి దృష్టికి తీసుకొని వెళ్లగా తమ ప్రభుత్వం అధికారంలోకి రాగానే విద్యార్థుల సమస్యపై ప్రత్యేక దృష్టి వాటిని పరిష్కరించేందుకు కృషి చేస్తారని హామీ ఇచ్చారు. నాగార్జున విశ్వవిద్యాలయ అధ్యక్షునిగా నియమితులైనందున ఆసిఫ్ ఖాన్ మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అభినందించారు. కష్టకాలంలో పార్టీకి అండగా నిలిచిన ఏఒక్కరిని వైకాపా పార్టీ మర్చిపోదని పార్టీ బలోపేతానికి యువత సమిష్టిగా కృషి చేయాలని సూచించారు. అనంతరం ఆసిఫ్ ఖాన్‌ను మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి దృశ్యాలువతో సన్మానించారు.

## సిమెంట్ ప్లేట్లు ఏర్పాటు చేయాలి



ఉలవపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని కరేడు గ్రామంలో రోడ్డు బజార్ నందు నూతన డ్రైనేజీ ఏర్పాటు చేశారు నెలలు గడుస్తున్న దానిపైన ప్లేట్లు బిగించకుండా కాలయాపన చేస్తున్న అధికారుల తీరు సరైనది కాదని 139 బీసీ కులాల జేఏసీ రాష్ట్ర చైర్మన్, మాజీ ఎంపీటీసీ సభ్యుడు మిరియం శ్రీనివాసులు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలు డ్రైనేజీ దాటి ఇళ్లల్లోకి పోవాలన్న, పశువులు దాటాలన్న ఇబ్బందులు పడుతున్నా అధికారులు మాత్రం డ్రైనేజీ ఏర్పాటు చేశాం మాపని అయిపోయింది అన్నట్లుగా వ్యవహరిస్తున్నారు. పూర్తి నిధులు లేకుండా డ్రై నేజీ పనులకు అనుమతులు ఎలా ఇచ్చారని సగం పనులు చేసి సగం చేయకుండా ఉంటే ప్రజలు ఇబ్బందులు పడుతున్న విషయం తెలియదు అన్నట్లుగా వ్యవ హరిస్తున్నారని, ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి వెంటనే డ్రైనేజీపై సిమెంట్ ప్లేట్లు ఏర్పాటుచేసి ప్రజలకు ప్రమాదాలు లేకుండా చూడాలని శ్రీనివాసులు ప్ర భుత్వానికి విజ్ఞప్తి చేశారు.

## రహదారి భద్రతపై అవగాహన



ఉలవపాడు, మేజర్‌న్యూస్: ఉలవపాడులోని జాతీయ రహదారి పక్కనే గుణ హోటల్ సమీపంలో సీఐ అన్వర్ బాషా ఆధ్వర్యంలో రహదారి భద్రతపై వాహనచోదకులకు గురువారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ జాతీయ రహదారి మీద ఓవర్‌లో డుతో ఆటోలు ప్రయాణించకూడదని, ద్విచక్రవాహన దారులు హెల్మెట్లు ధరించాలని, వాహన చోదకులు మ ద్యం తాగి వాహనాలు నడిపితే 10 వేల రూపాయలు జరిమానా లేదా జైలు శిక్ష అనుభవించాల్సి ఉంటుందని అవగాహన కల్పించారు. 18 ఏళ్లలోపు వారు వాహనాలు నడిపితే వాహన యజమాని మీద క్రిమినల్ కేసులు నమోదు చేస్తారని చెప్పారు. బైక్ ఆటోలకు సౌండ్ సిస్టమ్స్ పెట్టుకుంటే వాహనాలు సీజ్ చేస్తారని తెలిపారు.

## చెవిరెడ్డి భాస్కర్ రెడ్డికి బెయిల్ మంజూరుపై హర్షం

సూర్య ప్రతినిధి, మార్కాపురం, మేజర్‌న్యూస్: అక్రమ మద్యం కేసులో ఆరోపణలు ఎదుర్కొంటూ అరెస్టు అయిన వైసిపి కీలక నాయకుడు చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి జైలు నుండి విడుదలపై వైసిపి మైనార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి సయ్యద్ గౌస్ మోహిద్దీన్ గురువారం ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. ఈనేపథ్యంలో వారు మాట్లాడుతూ వైసీపీ నాయకులను, కార్యకర్తలను కూటమి నేతలు ఇబ్బందులకు గురి చేయడం సబబు కాదని సూచించారు. ఇటువంటి సంస్కృతిని విడనాడాలని సయ్యద్ గౌస్ మోహిద్దీన్ అభిలాషించారు. ఏ తప్పు చేయని, పార్టీలో కీలకంగా ఉన్న చెవిరెడ్డి లాంటి వారిని ఇటువంటి కేసులు బనాయించడం వల్ల వారికి ప్రజామద్దతు పెరగడమే తప్పతగ్గదని సూచించారు.

# హాస్టల్‌ను తనిఖీ చేసిన ఎంపీడీవో స్వరూపరాణి



పంగులూరు, మేజర్‌న్యూస్: విద్యార్థినులు కష్టపడి చదువుకొని ఉన్నత స్థానాలు అధిరోహించాలని మండల అభివృద్ధి అధికారిణి కె.స్వరూపరాణి అన్నారు. మండలంలోని ముప్పవరం గ్రామములోని బిసి బాలికల హాస్టల్‌ను సందర్శించారు. హాస్టల్లో ఉంటున్న బాలికల వివరాలను, రికార్డులను పరిశీలించారు. హాస్టల్ విద్యార్థునుల యొక్క స్టడీకి సంబంధించి హాస్టల్ వార్డెన్‌కు పలు సూచనలు చేశారు. హాస్టల్ విద్యార్థునులతో వ్యక్తిగతంగా మాట్లాడి హాస్టల్లో వసతులు, భోజనం గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎంపీడీవో స్వరూపారని మాట్లాడుతూ 10వ తరగతి పరీక్షలలో మంచి మార్కులు సాధించాలని అన్నారు . ప్రభుత్వం విద్యార్థుల ఉన్నతి కోసం ఎన్నో కార్యక్రమాలను నిర్వహిస్తుందని , విలువలతో కూడిన విద్యను అభ్యసించి సమాజంలో ఉన్నతులుగా ఎదగాలని అభిలాషించారు. హాస్టల్‌లో ఉంటున్న విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని హాస్టల్ వార్డెన్‌ను ఆదేశించారు. ఈ కార్యక్రమములో హాస్టల్ వార్డెన్, పంచాయితీ కారదర్శి, గ్రామ సచివాలయ సిబ్బంది , విద్యార్థులు పాల్గొన్నారు.

# జాతీయ సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి




హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: ఫిబ్రవరి 12న జాతీయ సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని జిల్లా సీఐటీయూ కార్యదర్శి రాయల మాలకొండయ్య పిలుపునిచ్చారు. గురువారం హనుమంతునిపాడు తాసిల్దార్ ఎస్కె నాగుల్ మీరాకు వీఆర్ఏల డిమాండ్స్‌తో కూడిన వినతి పత్రం ఇవ్వడం జరిగింది. లేబర్ కోడ్స్ రద్దు చేయాలని కోరుతూ కేంద్ర కార్మిక సంఘాలు పిలుపు మేరకు దేశవ్యాప్త సమ్మెకు పిలుపునిచ్చిన సందర్భంగా వారు మాట్లాడుతూ మన రాష్ట్రంలో కేవలం 11000 మాత్రమే జీతాలు చెల్లిస్తున్నారని, ఈ జీతంతో కుటుం బాలు గడవక వీఆర్ఏలు అప్పులు పాలవుతున్నారని, కూటమీ ప్రభుత్వం వచ్చి రాగానే నిబంధనలకు విరుద్ధంగా నైట్ డ్యూటీలు వేశారని, కానీ టిఏ, డిఎల్ కింద ఒక్క పైసా కూడా ఇవ్వలేదని, దశాబ్దాల తరబడి పనిచేస్తున్న నామినీలను వీఆర్ఏలుగా గుర్తించడం లేదని, వీఆర్వో ,అటెండర్, వాచ్మెన్, రికార్డ్ అసిస్టెంట్, డ్రైవర్ కాలి పోస్టులలో 70శాతం వీఆర్ఏలకు కేటాయించాలని, అర్హులైన వారితో కాలీలను భర్తీ చేయాలని, డిఏను జీతంతో కలపాలని తదితర డిమాండ్ల పరిష్కారం కోసం ఫిబ్రవరి 12న జరిగే దేశవ్యాప్త సమ్మెలో ఈఆర్ఏ లు, అంగనవాడి, ఆశా వర్కర్స్, మధ్యాహ్న భోజన కార్మికులు, పాఠశాల ఆయాలు, బిల్డింగ్ వర్కర్స్, ఆటో వర్కర్స్, పంచాయతీకార్మికులు, ఫీల్డ్‌అసిస్టెంట్లు, ఉద్యోగ కార్మికులుఅందరు మండల కేంద్రంలో పాల్గొని సమ్మెను జయప్రదం చేయాలని వారన్నారు. ఈ కార్యక్రమంలో వీఆర్ఏ నాయకులు జ్యోతి, రోశయ్య పాల్గొన్నారు.

# విద్యార్థులకు నోటు పుస్తకాలు పంపిణీ



పంగులూరు, మేజర్‌న్యూస్: మండలంలోని నూజిల్లపల్లి గ్రామంలో గల మండల పరిషత్ ప్రాథమి కోన్నత పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులకు ఆ గ్రామానికి చెందిన విశ్రాంత ఉపాధ్యాయు రాలు చిన్నం విజయలక్ష్మి నోట్ పుస్తకాలను పంపిణీ చేశారు. సుమారు తొమ్మిది వేల రూపాయలు విలువ కలిగిన నోట్ పుస్తకాలను గురువారం ఆమె విద్యార్థులకు పంచి పెట్టారు. అనేకమంది దాతలు విద్యార్థుల అభ్యున్నతి కోసం అనేక రకాలుగా సహకరిస్తున్నారని, విద్యార్థులు ఈ అవకాశాన్ని ఉపయోగించుకొని చక్కగా చదువు కోవాలని కోరారు. విద్యార్థులకు వివిధ రకాల నోట్ పుస్తకాలను అందజేసిన విజయ లక్ష్మికి విద్యార్థులు తల్లిదండ్రులు గ్రామస్తులు పాఠశాల సిబ్బంది కృతజ్ఞతలు తెలిపారు. దాత విజయ లక్ష్మిని శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కేమా వీరాంజనేయులు, లావణ్య, వి. ఏడుకొండలు, విద్యా కమిటీ చైర్మన్ మద్దినేని శోభ, పచ్చిపులుసు వెంకట నాగేశ్వరరావు, పెంట్యాల అచ్చారావు, లింగిశెట్టి శివయ్య, తదితరులు పాల్గొన్నారు.

## పిడిసీసీ బ్యాంకు మాజీ చైర్మన్ ఎం.శంకరరెడ్డి కన్నుమూత



ఒంగోలు, మేజర్‌న్యూస్: పిడిసిసి బ్యాంకు మాజీ చైర్మన్ మేదరమిట్ల శంకరరెడ్డి (82) కన్నుమూశారు. అనారోగ్య కారణాల వలన గురువారం ఒంగోలులో మరణించారు. నగరంలోని బాగ్యనగర్ 4వ లైన్‌లో నివాసం ఉంటున్నారు. శంకరరెడ్డి మృతిపై పలువురు సంతాపం తెలియజేశారు. కాంగ్రెస్ హాయంలో ప్రత్యేక్ష రాజకీయాల్లో కీలక నేతగా ఉన్నారు. వారి స్వగ్రామం అయిన ఉలవపాడు మండలంలోని బద్దిపూడి గ్రామంలో నేడు శుక్రవారం అంతక్రియలు జరగనున్నట్లు కుటుంబ సభ్యులు తెలియజేశారు.

## అద్దంకికి వెంటనే 100 పడకల ఆసుపత్రిని కేటాయించాలి



సంతమాగులూరు మేజర్ న్యూస్: ప్రస్తుతం మారుతున్న అవసరాల దృష్ట్యా ప్రజాక్షేమం కోసం అద్దంకికి 100 పడకల ఆసుపత్రి ఎంతైనా అవసరం ఉందని మండల వైసీపీ కన్వీనర్ ఊట్ల నాగేశ్వరరావు అన్నారు నియోజకవర్గ కేంద్రమైన అద్దంకికి 100 పడుకుల ఆసుపత్రి ఎంతైనా అవసరం ఉందని ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రస్తుత టిడిపి ప్రభుత్వం వెంటనే అద్దంకికి 100 పడకల ఆసుపత్రి కేటాయించాలని ఆయన డిమాండ్ చేశారు లేనిపక్షంలో 2029లో వైయస్ జగన్మోహన్ రెడ్డి సారధ్యంలో ప్రజా ప్రభుత్వాన్ని నెలకొల్పుతామని ప్రస్తుత ప్రభుత్వ పెద్దలు చేయలేని పక్షంలో తాము అధికారంలోకి రాగానే మొదట అద్దంకికి వంద పడకల ఆసుపత్రి ప్రస్తుత అద్దంకి ఇంచార్జ్ చింతలపూడి అశోక్ కుమార్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తామని ఆయన అన్నారు.

## పాస్టర్లకు పాత్రికేయులకు నివాస స్థలాలు ఇచ్చేందుకు కృషి

### మండల టిడిపి అధ్యక్షులు వాసు రెడ్డి



సంతమాగులూరు మేజర్ న్యూస్: మండలంలో సేవే ధ్యేయంగా పనిచేస్తున్న పాత్రికేయ మిత్రులకు పాస్టర్లకు మండల కేంద్రమైన సంతమాగులూరు లో నివేశన స్థలాలు ఇచ్చేందుకు కృషి చేస్తానని మండల టిడిపి అధ్యక్షులు చేవూరి వాసురెడ్డి అన్నారు. సంతమాగులూరులోని బల్లికురవ రోడ్డులో స్థలాలు ఇచ్చేందుకు ముమ్మర ప్రయత్నాలు చేస్తున్నామని మంత్రి గొట్టిపాటి రవికుమార్‌తో మాట్లాడి కచ్చితంగా తగుచర్యలు తీసుకుంటామని వాసురెడ్డి అన్నారు సంతమాగులూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తేలప్రోలు రమేష్‌తో కలసి త్వరలోనే మంత్రితో మాట్లాడి త్వరలోనే నిర్ణయం తీసుకుంటామని ఆయన తెలిపారు. పాత్రికేయులకు సహాయం చేసేందుకు ముందుకు వచ్చిన వాసురెడ్డి రమేష్‌లకు మండల పాత్రికేయులు ధన్యవాదాలు తెలిపారు.